

ప్రతి వ్యక్తి ఒక ఆత్మ, ఒకరికొకరు ఆధ్యాత్మికంగా ఎదగడానికి మ రియు తమ కర్మ భారాన్ని తగ్గిం చుకోవడానికి సహాయపడే ప్ర యాణంలో ఉన్నవారు. కొన్నిసా ర్లు, మనల్ని అత్యంత ఎక్కువగా ప్రేమించే ఆత్మ, మన కర్మను పరి ష్కరించుకోవడానికి సహాయప డటం కోసం, ఒక జన్మలో శత్రువు గానో లేదా మనకు కష్టాలను కలి గించే వ్యక్తిగానో పుట్టవచ్చు. కాబట్టి, మనల్ని ద్వేషిస్తున్నారని మనం భావించే వ్యక్తి---మరియు మనం తిరిగి ద్వేషించే వ్యక్తి---నిజానికి మనకు అత్యంత గొప్ప ఆధ్యాత్మిక ఉపకారి కావచ్చు. మనం ఆధ్యాత్మికత వైపు మళ్ల డానికి లేదా మనలో కరుణ పెర గడానికి వారే కారణం కావచ్చు. మనకు బాధను కలిగించే అదే వ్యక్తి, మనల్ని ఆధ్యాత్మికతకు దగ్గర చేయవచ్చు. బహుశా మనకు ఒక పాఠం నేర్పడానికి, ఆ ఒక్క మార్గం మాత్రమే ఉండవచ్చు కాబట్టి, వారు ఈ జన్మలో అలా ప్రవర్తిస్తుండవచ్చు. మరికొన్నిసార్లు, ఒక ఆత్మ మన కు ఓదార్పునివ్వడానికి, మనకు అవసరమైన సమయంలో తోడు గా ఉండటానికి మాత్రమే తిరిగి జన్మిస్తుంది.అయితే, మనకు మిత్రుడు ఎవరు, శత్రువు ఎవరు? ప్రతి ఒక్కరూ ఒకే 'ఆత్మ కుటుంబానికి' (ూశీబశ్రీ ఖీaఎఱశ్రీఎ) చెందినవారు; వారు మనకు సహాయపడాలని కోరుకుంటారు, అలాగే మన నుండి కూడా సహాయాన్ని ఆశిస్తుంటారు. కొన్నిసార్లు ఒక విపత్తు రూపంలో అవకాశం వస్తుంది. కొన్నిసార్లు, ఆధ్యాత్మికంగా మరియు జీవితంలో ఎదగడానికి బాధ, దుఃఖం, కష్టాలే మార్గాలుగా మారవచ్చు.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 351 | శుక్రవారం | 23 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

# ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు

**ఆవిష్కరణల కేంద్రాలుగా భారత్-పోలాండ్**
**పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రధాని మోడీ చర్చలు**
**రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సహకారం బలోపేతం**
**2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయటమే లక్ష్యం**
**కీలక ఖనిజాలు, సెమీకండక్టర్లలో భాగస్వామ్యానికి అంగీకారం**

భారత దేశం పర్యటనకు వచ్చిన పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ తో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ చర్చల సందర్భంగా ఇద్దరు నాయకులు ద్వైపాక్షిక సంబంధాల పూర్తి పరిధిని సమీక్షించడంతో పాటు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త పత్రికా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితి, పరివర్తన కాలం గుండా వెళ్తొందని, ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ భారతదేశం-పోలాండ్ దేశాలు అభివృద్ధి, సాంకేతికత, ఆవిష్కరణలకు ముఖ్యమైన కేంద్రాలుగా ఆవిర్భవిస్తున్నా యని అన్నారు.

04



## ఇజ్రాయిల్ ఇండిపెండెన్స్ వేడుకలకు నరేంద్ర మోదీ

**ఇజ్రాయెల్ స్వాతంత్ర్య వేడుకలకు రావాలని ఆహ్వానం**
**కెప్టెన్ మచ్చార్‌తో కలసి జ్యోతి వెలిగించాలని పిలుపు**

## పశ్చిమాసియాలో మోహరించిన
# యుద్ధమేఘాలు

**సౌదీ ఆరామ్‌కో, విమానాశ్రయంపై హుతీల దాడులు.. ఓ భారతీయుడి మృతి**
**ఎర్ర సముద్రంలో 14 మంది భారతీయులున్న పడవపై సౌదీ దాడులు!**
**హోర్ముజ్‌లో 21 మంది భారతీయ సిబ్బంది ఉన్న చమురు ట్యాంకర్‌పైకి ఇరాన్ క్షిపణులు**
**ఇలా నౌకలను తరలించేందుకు ప్రయత్నిస్తే అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తాం**

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ భేరి మోగుతోంది. చమురు ట్యాంకర్లు, నౌకలపై ఇరాన్ దాడులు చేస్తుండటం, ఇరాన్‌పై మరోసారి భారీ దాడికి దిగాలని అమెరికా, ఇజ్రాయెల్ యోచిస్తున్నట్టుగా వస్తున్న వార్తలతో ఒకవైపు.. సౌదీ ఆరామ్‌కోపై హుతీల దాడులు, సౌదీ, యెమెన్ దళాల దాడులతో మరోవైపు తీవ్ర ఆందోళనకర పరిస్థితి కనిపిస్తోంది. దీంతో చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి.



04



# ఎవరెస్టు స్థాయిలో ఎల్ నినో ప్రభావం

**గతంలో ఎన్నడూ చూడనంత ప్రభావం**
**నవంబరు-జనవరి మధ్య అసాధారణ స్థాయికి ఉష్ణోగ్రతలు**
**సాధారణ సగటు కంటే 3.8 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం**
**డిసెంబరులో గరిష్ఠ స్థాయికి..: డబ్ల్యూఎంవో హెచ్చరిక**

04

ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్‌నినో ప్రభావం గతంలో ఎన్నడూ చూడని తీవ్రస్థాయికి చేరుకోవచ్చని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) అంచనా వేసింది. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 జనవరి మధ్యకాలంలో ఉష్ణమండల పసిఫిక్ ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ సగటు కంటే 3.8 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

# సోనియా గాంధీ సోషల్ మీడియా ఖాతా

**ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ఓపెన్ చేసిన కాంగ్రెస్ అగ్రనేత**
**తొలి పోస్టుగా ఆత్మకథ 'ది బిలాంగింగ్' ఫస్టుక్**
**గంటల్లోనే లక్ష దాటేసిన ఫాలోవర్ల సంఖ్య**
**నవంబర్ 10న రిలీజ్ కానున్న సోనియా ఆత్మకథ**

04



# ఇందిరమ్మ ఇల్లు లేని ఊర్లో ఇక ఓటు అడగను

**ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న, దొడ్డి కొమరయ్య విగ్రహాలు**
**కులగణనలో తేడాలుంటే సరిది ద్దుతాం**

బీసీ-ఏలోకి ముదిరాజ్..
అందర్నీ ఒప్పించి మారుస్తాం
న్యాయ నిపుణులను సంప్రదిస్తాం
వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం
సంక్షేమం నాది, ఎన్నికల బాధ్యత మీది
ఇందిరమ్మ ఇల్లు కట్టని ఊర్లో ఓటడగను
బాబు, వైఎస్, కేసీఆర్ పథకాల్ని కొనసాగిస్తూ
గత ప్రభుత్వాల కన్నా రెట్టింపు సంక్షేమం
రాహుల్ ప్రధానైతే బహుజనులు బాగు
సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గంగపుత్రులను ఒప్పించి ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులగణన లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు ఇప్పటి వరకు

మిగతా 2 లో



# త్వరలో మోడీ, షా రాక!

**నవంబర్లో అమిత్.. డిసెంబర్‌లో ప్రధాని మోడీ పర్యటనలు**

**కాంగ్రెస్, కాక్రోచ్లపై బీజేపీ సమరభేరి**
**హైదరాబాద్లో నవంబర్ 1న మహా పాదయాత్ర**
**అన్ని జిల్లాల్లోనూ నిరసన పాదయాత్రలు**
**బీజేపీ ముఖ్యనేతల సమావేశంలో కీలక నిర్ణయాలు**
**గుంపు స్వామ్యాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని బీజేపీ చీఫ్ రాంచందర్రావు పిలుపు**



03



02

## కరెంటు కొరత రాకుండా ప్రత్యేక కార్యాచరణ

**రోజుకు 140 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలి**
**యాదాద్రి ఐదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి**
**రెండు యూనిట్లకు నవంబరు నుంచి కోల్ ఇండియా బొగ్గు**
**విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల వసూళ్లపై డిప్యూటీ సీఎం**

# కార్మికుల హక్కులు కాలరాస్తే ఇక కార్చిచ్చే



03

**కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం**
**అన్యాయం జరిగితే సహించబోం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**కోల్‌బెల్ట్ ముఖ్యనేతలతో సమావేశం**
**సింగరేణి గర్జన విజయంపై అభినందనలు**

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊర్లో ఇక ఓటు అడగను

మొదటి పేజీ తరువాయి



మార్చులేక పోయారని తెలిపారు. ఈ అంశంపై వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేయిస్తానని ప్రకటించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించే విషయాన్ని ప్రజలు చూసుకోవాలని, అన్ని వర్గాల సంక్షేమాన్ని తాను చూసుకుంటానని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు ఉన్న ఊర్లోనే తాను వచ్చే ఎన్నికల్లో ఓటు అడుగుతానని ప్రకటించారు. ఇల్లులేని పేదల కోసమే తమ సర్కారు 8 లక్షల ఇళ్లనుకట్టిస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాల కన్నా రెట్టింపు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం ప్రస్తావించారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే తాము సన్నబియ్యం ఇస్తున్నామని, అదీ ఏకంగా 3.48 కోట్ల మందికి అందిస్తున్నామని చెప్పారు.

ఎన్టీఆర్, చంద్రబాబు, వై.ఎస్., కేసీఆర్‌లు ప్రవేశపెట్టిన మంచి పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు, రైతు పెట్టుబడి అమలు చేస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని, బీసీ కుల గణన చేపట్టామని తెలిపారు. ఏ కులం వారైనా సరే తమ లెక్క తప్పుగా ఉందని భావిస్తే గణాంకాల్లోకి రానివారి వివరాలు తీసుకువచ్చి ఇవ్వాలని కోరారు. కులగణన లెక్కల్లో తేడాలుంటే వివరాలు ఇవ్వాలని, వాటిని రానున్న కేబినెట్ భేటీలో చర్చించి సరిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని చెప్పారు. ఆ వివరాలను పరిశీలించి జాబితాలో కలుపుతామని, దీనిపై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని, వారు ఎంతో విశ్వసనీయమైన వారని వ్యాఖ్యానించారు. 1999లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ పడినపుడు ముదిరాజులే అండగా నిలిచారని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. తాను పీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించానని, ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో పాటు, మంత్రి పదవి కూడా కల్పించామని, ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు సైతం ఎంపీ టికెట్ ఇచ్చామని ప్రస్తావించారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు. సన్న వడ్లు పండించాలన రైతులకు చెబితే కొందరు అవహేళన చేశారని, ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు అమాంతంగా పెరిగిపోయాయని, ఇది రైతులకు ప్రయోజనం కలిగించే అంశమని చెప్పారు. బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్నారు. రాహుల్‌కు అండగా నిలవాలని ముదిరాజ్‌లను కోరారు. సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. భూస్వాములు తన భూమిని ఆక్రమించుకునప్పుడు పండుగ సాయన్న ఎదురు తిరిగారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. పండుగ సాయన్నను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్ద ఎత్తున నిధులు చెల్లించి సాయన్నను విడిపించారని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తామన్నారు.

## కొడంగల్‌లో దసరా సమ్మేళనం

**నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు**

**మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన**



**ప్రజా దీవెన, కొడంగల్ :** దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రజలను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా దసరా పండుగ తర్వాతి రోజు ఆయన తన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2:15 గంటలకు కొడంగల్‌కు చేరుకున్నారు. పట్టణంలో తాండూరురోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు దీపక్ తివారీ, ప్రియాంక, ఎస్పీ స్నేహ మెహ్రా, వివిధ శాఖలఅధికారులు, కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం నేరుగా కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శాస్త్రోక్తంగా నాణ్యతాయుతంగా పనులు చేపట్టాలన్నారు. అధికారులకు, నిర్మాణదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొడంగల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన దసరా సమ్మేళన కార్యక్రమంలో తనను కలిసేందుకు వచ్చిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. సుమారు రెండు గంటలపాటు ఈ కార్యక్రమం కొనసాగింది. సీఎంను కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కాగా, కొడంగల్ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి వస్తూ మార్గమధ్యంలో హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనులను ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. వివిధ విద్యాసంస్థల నిర్మాణం పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించినగడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.

## నేడు దక్షిణాది రాష్ట్రాల పోలీసుల భేటీ

**ఉగ్రవాదం, డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడిపై చర్చ**

**ముఖ్యఅతిథిగా హాజరు కానున్న ముఖ్యమంత్రి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించడం లక్ష్యంగా తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ సమావేశం హైదరాబాద్‌లో జరగనుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీపలకు చెందిన డీజీపీలు, ఐజీలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ, డీఆర్ఐ, ఎన్ఐఏ, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సంస్థలకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఉగ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాల అనంతర పరిస్థితులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థి నేరాలు, యువత నిరసనలు, మానవ అక్రమ రవాణా తదితర అంశాలు ప్రధాన అజెండాలో ఉన్నాయని తెలిపారు.

## 30లక్షల బోర్లు ఉంటే.. 6 లక్షల బోర్లు ఎండిపోయాయి

**ఎల్‌నినో అనేది ప్రపంచ విపత్తు తక్కువ నీటితో పండే పంటలేవేయాలి: మంత్రి తుమ్మల**

**నవంబరు 30దాకా ఖేత్ బచావో అభియాన్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎల్‌నినో ప్రపంచ విపత్తు అని, దీని ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణలో 30లక్షల బోర్లు ఉండగా, 6 లక్షల బోర్లు ఎండిపోయాయన్నారు. వచ్చే సీజన్‌లో తక్కువ నీటితో పండే పంటలే వేసుకోవాలని రైతులకు సూచించారు. పంట వేసి నష్టపోయే కంటే.. పంట వేయకుండా ఉండడమే మంచిదని అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో గురువారం ఖేత్ బచావో అభియాన్(సాగు భూమి సంరక్షణ), 'రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు' కార్యక్రమాలను గురువారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు రైతు నేస్తం కార్యక్రమంలో ఖేత్ బచావో అభియాన్ గురించి రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నవంబరు 30 వరకు ఖేత్ బచావో అభియాన్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత ఉంటుందని అభిప్రాయపడ్డారు. నేల ఆరోగ్యం పాడైతే ఆశించిన దిగుబడులు రావని, ఆహార ధాన్యాల నాణ్యత కూడా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తంచేశారు. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించాలని, ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాంకేతి పరిజ్ఞానం, యంత్రాల వాడకంతో రైతుల శ్రమ, పెట్టుబడి తగ్గుతుందన్నారు. అర్హులైన రైతులతోపాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలుఎఫ్ పీవో)లకూ వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని తెలిపారు. పరిశోధన కేంద్రాల్లో శాస్త్రవేత్తలు చేపడుతున్న పరిశోధనలను నేరుగా రైతు పొలాల్లోకి తీసుకెళ్లాలన్న ఆలోచన ప్రశంసనీయమన్నారు. వ్యవసాయ వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ పరిశోధన ఫలితాలను నేరుగా రైతుల పొలాల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. మొదటి విడతలో 50, రెండో విడతలో 50 గ్రామాల చొప్పున అమలు చేస్తామని, ఒక్కో శాస్త్రవేత్త 25 మంది రైతులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు.

**పత్తి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి**

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మార్కెటింగ్ శాఖ అధికారులతో పత్తి సాగు, ఉత్పత్తి, మార్కెట్ ధరలు, సీసీఐ ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. నిరుడు 28.33 లక్షల టన్నుల పత్తి రాగా, ఈసారి 29.43 లక్షల టన్నుల పత్తి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా ఉంటే... మార్కెట్‌లో రూ.9 వేలపైగా ధర పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో 356 జిన్నింగ్ మిల్లులు ఉంటే.. 335మిల్లులను సీసీఐ కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు తెలిపారు. పత్తి కొనుగోళ్లపై రాష్ట్ర, జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఎప్పటికప్పుడు ధరలు, కొనుగోళ్ల పురోగతిని పర్యవేక్షిస్తాయని తెలిపారు. పత్తి రైతులకు సమాచారం అందించేందుకు 18005995779 టోల్ ఫ్రీ నంబర్, 8897281111 వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.



## మరో 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ గెలవదు..

**ప్రతికూల రాజకీయాలతోనే కాంగ్రెస్ నష్టపోతోంది**

**చొరబాటు దారుల ఓట్ల కోసమే ఓట్ల చోరీ ఆరోపణలు**

**రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు**

**పంజాబ్‌లో ఈసారి ఆప్‌కు ఓటమి తప్పదన్న షా**

**యమునా ప్రక్షాళనకు రూ.8,941 కోట్లతో 43 ప్రాజెక్టులు**

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రాజకీయ విధానా లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. ప్రతికూల రాజకీయాలు, ఎన్నిక ల సంఘంపై నిరంతర ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తు న్నాయని వ్యాఖ్యానించారు. మరో 30 ఏళ్ల వరకు కూడా కాంగ్రెస్ ఎన్నికల్లో గెలవడం కష్టమేనని అన్నారు. ఓటమి ఎదురైన ప్రతిసారీ ఎన్నికల సంఘాన్ని తప్పుబ ట్టడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడంతో పాటు, రాజధానిలో మౌలిక సదుపా యాల అభివృద్ధి, యమునా నది ప్రక్షాళనకు చేపట్టిన ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ ఎన్నిక ల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలను అమిత్ షా తోసి పుచ్చారు. చొరబాటుచారుల ఓటు బ్యాంకు ను కాపాడు కునేందుకే కాంగ్రెస్ ఈ అంశాన్ని లేవనెత్తుతోం దని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తని కాంగ్రెస్, ఓడిపోయినప్పుడు మాత్రం సంస్థల విశ్వసనీయతను ప్రశ్నిస్తోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు నుంచే కాంగ్రెస్ పలు రాష్ట్రాల్లో ఎన్నికల విజయాలకు దూరమైందని గుర్తుచేశారు. ఆ పార్టీ ప్రస్తుత రాజకీయ విధానాలను మార్చుకోకపోతే భవిష్యత్లోనూ గెలుపు కష్టమని వ్యాఖ్యానించారు.

**పంజాబ్లో ఆప్కు ఎదురుదెబ్బ తప్పదు..**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాలపైనా అమిత్ షా విమర్శలు గుప్పించా రు. నిరసనలు, ఆందోళనలకే పరిమితమైన రాజకీయాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావని అన్నారు. పంజాబ్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల ద్వారా తగిన సమా ధానం చెబుతారని, ఆ పార్టీకి అక్కడ గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. యమునా నది పునరుజ్జీవనానికి సంబంధించిన రూ.8, 941 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, శంకు స్థాపన చేశారు. మురుగునీటి నెట్వర్క్ విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థలో మెరుగుదలలు యమునా నదిని శుభ్రపరిచే దిశగా తీసుకున్న ముఖ్యమైన చర్యలు. 2029 మే నెల నాటికి యమునా నదిని శుభ్రపరిచి, పునరుజ్జీవింపజేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## సోనియా గాంధీ సోషల్ మీడియా ఖాతా

**ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ఓపెన్ చేసిన కాంగ్రెస్ అగ్రనేత**

**తొలి పోస్టుగా ఆత్మకథ 'ది బిలాంగింగ్' ఫస్టుక్**

**గంటల్లోనే లక్ష దాటేసిన ఫాలోవర్ల సంఖ్య**

**నవంబర్ 10న రిలీజ్ కానున్న సోనియా ఆత్మకథ**

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుపెట్టారు. గురువారం తన ఖాతా ప్రారంభించారు. త్వరలో విడుదల కాబోయే తన ఆత్మకథ "బిలాంగింగ్– ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని పరిచయం చేస్తూ ఆ ఖాతాలో తొలి వీడియోను షేర్ చేశారు. 'ఇది ప్రేమ, కర్తవ్యం, నష్టం, స్థానాన్ని అన్వేషించడం వంటి వాటికి సంబంధించిన కథ. దీనిని మీతో పంచుకోవడానికి ఎదురుచూస్తున్నాను' అని ఈ సందర్భంగా చెప్పారు. పుస్తకం ఫస్ట్‌లుక్‌ను ఇలా షేర్ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కుమార్తె ప్రియాంక గాంధీతో స్వీట్లు పంచుకున్నారు. ఈ పుస్తకం నవంబరు 10న విడుదల కాబోతోందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చెప్పారు.

## అమెరికాలో 'దీపావళి' స్టాంపు విడుదల

**వాషింగ్టన్ :** దీపావళి పండుగను పురస్కరించుకుని అమెరికా పోస్టల్ సర్వీస్ (యూఎస్‌పీఎస్) ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేసింది. భారత సంతతికి చెందిన హ్యూస్టన్ కళాకారిణి సంగీత భుటాడా రూపొందించిన రంగవల్లి నమూనాతో ఈ స్టాంపును తీర్చిదిద్దారు. వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, యూఎస్‌పీఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శిబానీ, సంగీత ఈ స్టాంపును ఆవిష్కరించారు.

## కస్టడీలో విచారణ జరపాలని కోర్టులు చెప్పలేవు

**న్యూఢిల్లీ :** నిందితులను కస్టడీలోకి తీసుకొని విచారించాలంటూ కోర్టులు ఎలాంటి సూచనలు ఇవ్వలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అది దర్యాప్తు సంస్థల ఇష్టంపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. ఒకవేళ కస్టడీలోకి తీసుకోవాలనుకుంటే దర్యాప్తు సంస్థలు అందుకు కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. అంతేతప్ప కస్టడీలోకి తీసుకోవాలని కోర్టులే ఆదేశించలేవని తెలిపింది. గుజరాత్‌కు చెందిన ఓ ప్రిన్సిపాల్ జనన ధ్రువపత్రంలో పుట్టిన సంవత్సరాన్ని ఫోర్జరీ ద్వారా మార్పు చేసి, సర్వీసును ఏడాది పాటు పొడిగించుకున్నారు. దీనిపై ఆయనతో పాటు, భార్య, సహకరించిన మరికొందరిపై కేసులు నమోదయ్యాయి. అందర్నీ కస్టడీలోకి తీసుకొని విచారణ జరపాలని గుజరాత్ హైకోర్టు ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, కోర్టులు అలాంటి ఆదేశాలు ఇవ్వలేవని స్పష్టం చేసింది.

# విద్యుత్ కొరత రాకుండా కార్యాచరణ

**రోజుకు 140 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలి**

**యాదాద్రి ఐదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి**

**రెండు యూనిట్లకు నవంబరు నుంచి కోల్ ఇండియా బొగ్గు**

**మూతపడిన పరిశ్రమల బకాయిలకు వన్టైమ్ సెటిల్మెంట్కు ప్రతిపాదనలు**

**విద్యుత్ ఉత్పత్తి. సరఫరా, బకాయిల వసూళ్లపై డిప్యూటీ సీఎం సమీక్ష**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ, రానున్న రబీ, వేసవి సీజన్లో విద్యుత్ డిమాండ్ అంచనాలను దృష్టిలో పెట్టుకుని.. విద్యుత్ కొరత తలెత్తకుండా థర్మల్ విద్యుత్ను రోజుకు 140 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా సమగ్ర కార్యచరణ అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలోని రెండు యూనిట్లకు కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా ఏర్పాటు చేసినట్లు, ఈ సరఫరా నవంబరు నుంచి ప్రారంభం అవుతోందని ఆయన వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల వసూళ్లపై విద్యుత్, ఆర్థికశాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ టీ జీజెన్కో థర్మల్ కేంద్రాల రోజువారీ సగటు ఉత్పత్తి 2024-25లో 65.90 మిలియన్ యూనిట్లుగా ఉండగా, 2025-26లో 76.46 మిలియన్ యూనిట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 21 నాటికి ఇది 90.97 మిలియన్ యూనిట్లకు చేరినట్లు వివరించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రోజుకు 14.51 మిలియన్ యూనిట్లు, దాదాపు 19 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు. అక్టోబరు 16న ఒ క్కరోజే 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి సాధించినట్లు డిప్యూ టీ సీఎం తెలిపారు. అయినప్పటికీ, రోజువారీ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు చేర్చాలని ఉప ముఖ్యమంత్రి అధికారు లకు దిశానిర్దేశం చేశారు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) పెంపు, యూనిట్ల నిరంతర నిర్వహణ, బొగ్గు లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోజువారీ ఉత్పత్తిని సమీక్షిస్తూ లక్ష్య సాధనను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

### యాదాద్రి ఐదో యూనిట్పై ఆశలు

రాష్ట్ర థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యా దాద్రి కేంద్రంలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయని పేర్కొన్నా రు. ఐదో యూనిట్ను ఈ నెల 20న గ్రిడ్కు అనుసంధానిం చగా.. మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, పూర్తిస్థాయి వాణిజ్య కార్య కలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరిం చారు. విద్యుత్ డిమాండ్ పెరుగుదలను ముందుగానే అంచనా వేసి, ఉత్పత్తి నుంచి సరఫరా వరకు అన్ని వ్యవస్థలను సమన్వయంతో సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరా యంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. థర్మల్ కేంద్రాల్లోని అన్ని యూని ట్లను గరిష్ఠ సామర్థ్యంతో నడిపించాలని, సాంకేతిక సమస్య లను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నెలల్లో విద్యుత్ డిమాండ్ పెరిగినా ఉత్పత్తికి ఆటంకం కలగకుండా బొగ్గు నిల్వలు, సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని భట్టి విక్రమార్క అధికారులకు సూచిం చారు. యాదాద్రి కేంద్రానికి బొగ్గు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా రెండు యూనిట్లకు కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ సరఫరా మార్గాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సరఫరా నవంబరు నుంచి అందుబాటులోకి వస్తోందన్నారు.

### మూతపడిన పరిశ్రమలకు బకాయిల వెసులుబాటు

రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలపై పేరుకుపోయిన విద్యుత్ బకాయిల పరిష్కారానికి అర్హత కలిగిన పరిశ్రమలకు చెల్లింపులో వన్టైమ్ సెటిల్ మెంట్ విధానాన్ని పరిశీలించాలని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలకు సూచించారు. అర్హత కలిగిన పరిశ్రమలకు చెల్లింపుల్లో వెసులుబాటు కల్పిస్తూ, పంపిణీ సంస్థలకు బకాయిల వసూళ్లు సాధ్యమయ్యేలాసమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించా రు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సంప్రదింపు లు జరిపి, బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవ కాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించా రు. ఇదిలా ఉండగా, సింగరేణి, జెన్కో, ట్రాన్స్కో తదితర విద్యు త్ సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ అధికారులకు భట్టి విక్రమార్క సూచించారు. సమీక్షలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాని యా, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాశ్, జెన్కో సీఎండీ హరీశ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ వి. పాటిల్, ఆర్పిడీసీఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించడానికి 39.14 లక్షలు లంచం

**బిల్లులో 25శాతం యూపీఐ ద్వారా వసూలు**

**భూపాలపల్లి జిల్లాలో పీఎంకేఎస్వై అధికారుల తీరు**

**ఏసీబీకి కాంట్రాక్టర్ ఫిర్యాదు.. లంచం తీసుకున్నట్టు నిర్ధారించిన అధికారులు**

**ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీశ్రెడ్డి, ఉద్యోగి రాజు అరెస్టు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి యోజన (పీఎంకేఎస్వై) పథకాన్ని అమలు చేసే ఇద్దరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు కోసం 10శాతం నుంచి 25శాతం వరకు లంచాలు వసూలు చేస్తూ.. భూపాలపల్లి జిల్లా భగీరథిపేట ప్రాజెక్టుకు చెందిన ప్రాజెక్టు ఆఫీసర్ (పీవో) సతీశ్రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు ఏసీబీ అధికారులకు చిక్కారు. వారిని అరెస్టుచేశామని, శుక్రవారం వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు. పీఎంకేఎస్వై 2.0 పథకం కింద భూగర్భ జలాల పెంపు కోసం భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, మల్హర్, పలిమెల మండలాలను ప్రభుత్వం గుర్తించింది. రేగొండ మండలంలోని భగీరథపేట, గూడేపల్లి, మడతపల్లి, నారాయణపూర్, దుంపిల్లపల్లిలో కందకాలు, రాక్ఫిల్ డ్యామ్స్, ఆనకట్టలు, ఊటకుంటలు, సేద్యపు గుంతలు తదితరపనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. రేగొండ మండలంలో రూ.5 కోట్లతో నలుగురు కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ సతీశ్రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు కలిసి ఆ కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు కోసం 10శాతం నుంచి 25శాతం వరకు లంచం డిమాండ్ చేశారు. ఒక కాంట్రాక్టర్ నుంచి రూ. 39.14లక్షలు యూపీఐ ద్వారా వసూలు చేశారు. మరో రూ. 1.34కోట్ల బిల్లు చెల్లింపు కోసం 25శాతం ముడుపుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారితీరుపై విసిగిపోయిన కాంట్రాక్టరు ఏసీబీని ఆశ్రయించారు. దీనిపై ఈ నెల 14వ తేదీనే కేసు నమోదు చేసిన అధికారులు.. లోతుగా దర్యాప్తు చేసి, లంచం వసూళ్లను నిర్ధారించుకున్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయంలో తనిఖీలు చేసి, పలురికార్డులను స్వాధీనం చేసుకున్నారు. సతీశ్రెడ్డి, రాజులను అరెస్టు చేశారు.

# త్వరలో మోడీ, షా రాక!

## నవంబర్లో అమిత్.. డిసెంబర్లో ప్రధాని మోడీ పర్యటనలు

**కాంగ్రెస్, కాక్రోచ్లపై బీజేపీ సమరభేరి**

**హైదరాబాద్లో నవంబర్ 1న మహా పాదయాత్ర**

**అన్ని జిల్లాల్లోనూ నిరసన పాదయాత్రలు**

**బీజేపీ ముఖ్యనేతల సమావేశంలో కీలక నిర్ణయాలు**

**గుంపు స్వామ్యాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని బీజేపీ చీఫ్ రాంచందర్రావు పిలుపు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పశ్చిమ బెంగాల్లో విజయం తర్వాత బీజేపీ అధిష్టానం తన దృష్టిని తెలంగాణపై కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించను న్నారు. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న బీజేపీ అగ్రనేత, కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన దాదాపు ఖరారైంది. రాష్ట్రంలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ఈ ఏడాది నవంబరులో అమిత్ షా పర్యటన కొనసాగనుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ బూత్ కమిటీ సమ్మేళనాల్లో షా పాల్గొన నున్నారు. కార్యకర్తలకు, స్థానిక నాయకులకు ఎన్నికలు, పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశం చేయనున్నారు.

### డిసెంబరులో ప్రధాని మోడీ పర్యటన...

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ టూర్కు కూడా ముహూర్తం కుదిరింది. డిసెం బర్లో ప్రధాని మోదీ రాష్ట్రానికి రానున్నారు. వరంగల్లో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్ను జాతికి అంకితం చేయనున్నట్లు సమా చారం. ఈ సందర్భంగా వరంగల్ లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. అగ్రనేతల పర్యటనలు ఖరారు కావడంతో నాయకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

### కాంగ్రెస్, కాక్రోచ్లలపై కాషాయ సమరం...

ఎస్ఐఆర్ వివాదంపై కాంగ్రెస్, కాక్రోచ్లతోపాటు విపక్షాల విమర్శలను తిప్పి కొట్టేందుకు బీజేపీ పక్కా వ్యూహం రచించింది. కేంద్ర పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల అమలు, ఇటీవల హాట్ టాపిక్ గా మారిన ఎస్ఐఆర్ అంశంపై విపక్షాలు చేస్తున్న ఆరో 'పణలను తిప్పికొట్టేందుకు సమాయత్తమైంది. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అధ్యక్షతన అత్యంత కీలకమైన ముఖ్యనేతల సన్నాహక సమావేశం ప్రారంభమైంది. ఎస్ఐర్ అంశంపై కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పక్షాలు కావాలనే బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తు న్నాయని, నిరసనలు, ఆరోపణల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని నేతలు మండిపడ్డారు. ఈ దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు అనుసరించా ల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

### నవంబర్ 1న హైదరాబాద్లో మహా పాదయాత్ర...

ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం 10వేల మందితో నిరసన పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయిం చారు. ఇందులో భాగంగా వచ్చే నవంబర్ 1న హైదరాబాద్ వేదికగా ప్రతిష్టాత్మకంగా మహాపాదయాత్ర నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసింది. రాష్ట్ర అధ్య క్షుడు రామచంద్రరావు నేతృత్వంలో ఈ పాదయాత్ర కొనసాగనుంది. సర్పై సుప్రీం కోర్టు తీర్పులు, వాస్తవ విషయాలను ప్రజల చెంతకు చేర్చాలని, విపక్షాల రాజకీయ కుట్రలను ఎండగట్టేందుకు మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఈ సమావేశం ద్వారా నిర్ణయించింది. సర్పై కాంగ్రెస్, కాక్రోచ్ జనతా పార్టీలు చేస్తున్న రాద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వ హించనుంది. హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయంలో త్వరలో చేపట్టనున్న లోక్ తంత్ర బచావో - భీడితంత్ర హటావో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, గుంపు సామ్యాన్ని ఓడించండి అంటూ తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్రావు పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టి.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ కాంగ్రెస్ నాయకత్వం ప్రజల మనసులను, విశ్వాసాన్ని గెలుచుకోవడంలో విఫలమైందన్నారు. అధికార మార్పే లక్ష్యంగా అరాచకాలను ప్రోత్సహిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజల ముందు ఎండగట్టేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార ఉద్యమాన్ని చేపట్టను న్నామని తెలిపారు. దీనికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్రావు, డీకే. అరుణ, కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రాకేష్రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు కొమరయ్య, ఆంజిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కరీంనగర్లో పాల్గొనున్న స్మృతి ఇరానీ

ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ వ్యతిరేక శక్తులుగా తాము అభివర్ణిస్తున్న వారిని ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లనున్నట్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్రావు ప్రకటించారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం... విద్రోహులను తరిమికొడ దాం' అనే నినాదంతో అన్నివర్గాల ప్రజలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంతో పాటు యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను అడ్డుకుంటామని పేర్కొన్నారు. వచ్చే నెల 1వ తేదీన హైదరాబాద్లో 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వ హించనున్నట్లు తెలిపారు. అలాగేనవంబర్ 9న కరీంనగర్లో మరో 10 వేలమందితో ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎల్నినోపై చేష్టలుడిగారు

**ముందస్తు ప్రణాళిక లేదు**

**సర్కారు వైఫల్యాలను అధికారులపై నెట్టే యత్నం**

**12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతున్నది**

**బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీష్ రావు**

**ప్రజా దీవెన, సిద్దిపేట :** చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు కాంగ్రె స్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో గురువా రం ఆయన ఎండిపోతున్న వ్యవసాయ క్షేత్రా లను సందర్శించారు. రైతుల బాధలను తెలు సుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందడం వల్లనే రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రవహించిన గోదావరి, కృష్ణా నీళ్లను సీఎం రేవంత్ రెడ్డి విడిచి పెట్టారని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని ఒడిసిపట్టారని, ఫలితంగా తెలంగాణలో కరువు మేఘాలు కమ్ముకుంటే, ఏపీలో పంటలు పచ్చగా ఉన్నాయన్నారు. వరంగల్, మెదక్, పాలమూరు, నల్గొం డ తదితర జిల్లాలలో కరువు పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే కారణమని దుయ్యబట్టారు. సర్కారు వైఫల్యాలను అధికారులపై నెట్టివేయడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను సస్పెండ్ చేస్తామని బెదిరించడం సరికాద న్నారు. ఇందుకు బాధ్యులైన ముఖ్యమంత్రిని, విద్యుత్ మంత్రిని సస్పెండ్ చేయా లన్నారు. ఎల్ నినో గురించి శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ, ప్రభు త్వం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు చేసుకోలేదని, బొగ్గు నిల్వలు సమకూర్చుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కరోనా వచ్చినప్పుడు కేసీఆర్ ప్రజలకు రక్షణ కవచంగా నిలిచారని, ఒకకోటి టన్నుల



పంటను రైతులతో పండింప చేశాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం చూపితే, ముఖ్య మంత్రి చేతులెత్తేయడం, వరికి క్రాప్ హాలిడేను సీఎం ప్రకటించడం శోచనీయమ న్నారు. దేవాదుల ప్రాజెక్టులో నీళ్లు ఉ న్నప్పటికీ ప్రభుత్వం సద్వినియోగం చేసు కోకపోవడం వల్ల వరంగల్ జిల్లా లో కరువు ఏర్పడుతున్నదని చెప్పారు. పాల మూరు జిల్లా కల్వకుర్తిలో 30 సంవత్సరాల కాంగ్రెస్ టీడీపీ పాలనలో 13 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తే తమ ప్రభుత్వం నాలుగు వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఏడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రాజెక్టులలో 38 టీఎంసీల నీళ్లను నిల్వ చేయాల్సి ఉండగా కేవలం 13 టిఎంసిల నీళ్లను మాత్రమే నిలువ చేయడం సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

### రాజకీయ కక్షకు రైతులను బలి పెట్టవద్దు...

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో రైతుల ప్రయోజనాలను బలిపెడుతు న్నదని హరీష్ రావు విమర్శించారు. ఎస్డీఎస్ సీగోదావరి నీళ్లను మోటార్ల ద్వారా మళ్ళించుకోవచ్చునని స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం రాజకీయ కక్షతో కన్నెపల్లి వద్ద నీళ్లను కరీంనగర్, సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులకు మళ్లించలేదని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించాలని, ఎండిన పంటలకు సాయం అందించాలని, చివరి పంటలకు నీళ్లను నాణ్యమైన కరెంటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రభుత్వాలు రైతు లకు అండగా నిలుస్తున్నాయని, భరోసాగా ఉన్నాయని ఇక్కడి ప్రభుత్వం మాత్రం అరుపులు, బెదిరింపులతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ లకు ప్రభుత్వం వెంటనే నీళ్లను విడుదల చేసి చివరి రోజుల్లో నీళ్లు అందిస్తే కొందరు రైతులు కరువు బారి నుంచి రక్షింపబడతారని తెలి పారు. బూరుపల్లిలోని రైతులు స్వామి, యాదగిరి, సత్యనారాయణ, నరసింహాలు । మొదలగు వారి పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే చింత ప్రబాకర్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బారాస నేత ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కోసమే 'కన్నెపల్లి' బంద్!

**కాఫర్డ్యామ్ నిర్మాణంపై నిర్లక్ష్యం.. కాంగ్రెస్ వల్లే ఎల్ నినో శాపం**

**సీఎం రేవంత్రెడ్డే కరువుకు కారణం.. మేడిగడ్డ కుంగుబాటులో కుట్రకోణం : బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తన గురువు చంద్రబాబు మెప్పు కోసం, ఆంధ్రప్రదేశ్కు మేలు చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కన్నెపల్లి మోటర్లను బంద్ పెట్టి నీళ్లను ఎత్తిపోయలేదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ఆరోపించారు. రాష్ట్రంలో ఎల్ నినో శాపం ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ పాపమేనని, కరువుకు కారణం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అసమర్థ విధానాలేనని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్లో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్యాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్సాగర్తో కలిసి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్పై కక్షతోనే మేడిగడ్డ బరాజ్లో కుంగిన పిల్లర్కు మరమ్మతులు చేయడం లేదని ఆర్ఎస్పీ దుయ్యబట్టారు. 50 రోజుల్లో కేవలం రూ. 30 కోట్లతో కాఫర్ డ్యామ్ కట్టి నీళ్లు ఎత్తిపోసి కరువును తరిమికొట్టే అవకాశాన్ని వదులుకొని, క్రాప్హాలిడే ప్రకటించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బరాజ్ అందుబాటులో ఉంటే కరువు వచ్చే అవకాశమే లేదని చెప్పారు. తన గురువు ప్రాపకం కోసం తెలంగాణ రైతుల ప్రయోజనాలను బలిపెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో 734 టీఎంసీల గోదావరి నీళ్లు సముద్రం పాలయ్యాయని విమర్శించారు.

### గాఢ నిద్రలో ప్రభుత్వం

ఎల్ నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, భరోసానివ్వాల్సిన ప్రభుత్వం గాఢ నిద్రలో కూరుకొనిపోయిందని ప్రవీణ్కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగుకు నీరందించి భరోసానివ్వాల్సిన ముఖ్యమంత్రి భయంకరమైన కరువు వచ్చిందని, పంటలు వేయొద్దని, తాగేందుకు కూడా నీళు దొరుకవని ప్రజలను భయపెట్టడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. వర్షాలు కురిసినప్పుడు నీటిని ఒడిసిపట్టాల్సిందిపోయి, ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడటం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా నిద్ర మేలుకొని కరువు మండలాలను ప్రకటించి, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల ఆగ్రహజ్వాలల్లో కాంగ్రెస్ సర్కార్ మాడిమసైపోతుందని హెచ్చరించారు. మేడిగడ్డలోని పిల్లర్ కుంగుబాటు వెనుక కుట్ర కోణం ఉన్నదని ప్రవీణ్కుమార్ అనుమానం వ్యక్తంచేశారు. అందుకే 2023 అక్టోబర్ 25న ఇంజినీర్ రవికాంత్ ఫిర్యాదుతో నమోదు చేసిన కేసును క్లోజ్ చేశారని ఆరోపించారు.



# కార్మికుల హక్కులు కాలరాస్తే ఇక కార్చిచ్చే

**కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం**

**అన్యాయం జరిగితే సహించబోం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కోల్‌బెల్ట్ ఏరియా ముఖ్యనేతలతో సమావేశం**

**సింగరేణి గర్జన విజయంపై అభినందనలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'తెలంగాణ కొంగుబంగారం సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదు.. సంస్థను బలహీనపరిచే దిశగా అడుగులేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కుట్రలను అడ్డుకుంటాం.. ప్రభుత్వ పెద్దల అవినీతి నుంచి కాపాడుకుంటాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కార్మికుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తేలేదని, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుందని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ఏరియా బీఆర్ఎస్ ముఖ్యనేతలు, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులతో కేటీఆర్ సమావేశమయ్యారు. గోదావరిఖనిలో కార్మిక గర్జనను విజయవంతం చేసి న పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. అనంతరం సింగరేణిలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభు త్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ భవిష్యత్‌పై చర్చించారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ బ లోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గని కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణకు పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఇటీవలి సభలో ప్రస్తావించిన సంస్థ ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, టెండర్లలో అక్రమాల ఆరోపణలు, సంస్థకు రావాల్సిన నిధులు తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకొనే ప్రసక్తిలేదని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**బీజేపీ సర్కార్ వైఖరిని ప్రశ్నించాలి**

సింగరేణికి అన్యాయం చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను గట్టిగా నిలదీయాలని కేటీఆర్ సూచించారు. రెండు ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాన్ని కార్మిక కుటుంబాలకు విడమరచి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టంచేశారు. కార్మికులకు లాభాల వాటా, ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుల నిర్వహణ, కార్మిక కుటుంబాలకు కల్పించిన వైద్య సదుపాయాల గురించి వివరించాలని సూచించారు. కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, పండుగల బోనస్, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, కార్మికుల హకుల సాధన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందని పునరుద్ఘాటించారు.

**ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి**

సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు ఎదురొనేందుకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు కార్మికులకు అండగా ఉండాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నామని వివరించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల హకుల సాధన, సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, టీబీజీకేఎస్ బలోపేతం లక్ష్యం గా రానున్న రోజుల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్మికులకు అండగా ఉంటూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేశారు. సమావేశంలో కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, చిరుమల్ల రాకేశ్, నాయకులు కౌశికహరి, విజయారెడ్డి, సమ్మయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన చేతకాకుంటే తప్పుకోండి

**15 రోజుల్లో ఏదుల రిజర్వాయర్‌కు నీళ్లిచ్చి చూపిస్తం**

**మూడేండ్లలో 'పాలమూరు'ను పడావు పెట్టిన్రు**

**మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లకు నీళ్లిచ్చే సోయిలేదు**

**సర్కార్‌పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఫైర్**

**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరంతో కలిసి పీఆర్ఎల్ఐ ప్రాజెక్టు పనుల పరిశీలన**

**ప్రజా దీవెన, కొల్లాపూర్ :** రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన మూడేండ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పడావు పెట్టి.. నీళ్లియ్యకుండా రైతులను దగా చేశారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా మోటర్లు ఆన్‌చేసి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయాలని, అదీకూడా చేతగాకపోతే తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తాము నీటిని ఎత్తిపోసి 15 రోజుల్లో ఏదుల రిజర్వాయర్‌కు జలాలు పారిస్తామని సవాల్ విసిరారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ సమీపంలోని పాలమూరు ప్రాజెక్టు పరిధిలోని లిఫ్ట్-1లో ఉన్న మూడో ప్యాకేజీ మెయిన్ కెనాల్, రెండో ప్యాకేజీలోని రిజర్వాయర్, స్లూయిస్‌లను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి నిరంజన్‌రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్ఎల్ఐ పనుల విషయంలో కాంగ్రెస్ సర్కార్ నేరపూరిత నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి ఒక పంప్ ద్వారా 4 టీఎంసీలను నిల్వ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఒత్తిడితో మొన్న రెండు పంపులను ఆన్ చేసినా నార్లాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి స్థాయిలో నింపలేదని మండిపడ్డారు. ఈ రిజర్వాయర్ నిండేందుకు ఇంకా వారం, పదిరోజుల సమయం పడుతుందని తెలిపారు. పీఆర్ఎల్ఐలో ఇన్నాళ్లు పనులు ఎందుకు చేపట్టలేదని నిలదీశారు. ప్రభుత్వం పీఆర్ఎల్ఐలో ఉన్న కొద్దిపాటి పెండింగ్ పనులు పూర్తి చేసి ఉంటే ఏదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్లలో 5 టీఎంసీల చొప్పున నీటిని నిల్వ చేసుకునేందుకు అవకాశం ఉండేదని చెప్పారు. ఇప్పటికీ శ్రీశైలంలో 60 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయని, ఇందులో ఏడాది మొత్తం మిషన్ భగీరథకు 9 టీఎంసీలు సరిపోతాయని, మిగిలిన నీటిలో 30 శాతం ఆవిరి కావడం జరుగుతుందని తెలిపారు. అందుకే పీఆర్ఎల్, ఎంజీకేఎల్ఐ మోటర్లను నిరంతరాయంగా నడుపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అల్టిమేటమ్‌తో మంత్రి జూపల్లి కృష్ణారావు పీఆర్ఎల్ఐ పంపింగ్ ప్రారంభించారని తెలిపారు. 'నీళ్లు ఎలా తీసుకొని వెళ్తారో.. వచ్చి తీసుకొని వెళ్లండి' అని ఈ జిల్లా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మంత్రి జూపల్లి సవాల్ విసిరాడని, అందుకే జూపల్లి సవాల్‌ను స్వీకరించి పనుల వద్దకు వచ్చినట్టు నిరంజన్‌రెడ్డి తెలిపారు. నీళ్లకు జంప్ చేయడం తెలియదని, గ్రావిటీ ద్వారా వెళ్తాయని అన్నారు. వెటకారం మాటలు ఆపి రైతులకు నీళ్లు ఎట్లా ఇవ్వాలో ఆలోచించాలని మంత్రి జూపల్లికి హితవు పలికారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు

**పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రధాని మోడీ చర్చలు**

**రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సహకారం బలోపేతం**

**2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయటమే లక్ష్యం**

**ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు చేసేందుకు నిర్ణయం**

**కీలక ఖనిజాలు, సెమీకండక్టర్లలో భాగస్వామ్యానికి అంగీకారం**



**న్యూఢిల్లీ:** భారత దేశం పర్యటనకు వచ్చిన పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ తో ప్రధాని నరేంద్ర మోడీ గురువారం న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ చర్చల సందర్భంగా ఇద్దరు నాయకులు ద్వైపాక్షిక సంబందాల పూర్తి పరిధిని సమీక్షించడంతో పాటు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త పత్రికా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితి, పరివర్తన కాలం గుండా వెళ్తొందని, ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ భారతదేశం-పోలాండ్ దేశాలు అభివృద్ధి, సాంకేతికత, ఆవిష్కరణలకు ముఖ్యమైన కేంద్రాలుగా ఆవిర్భవిస్తున్నాయని అన్నారు. రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాలలో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయని ఆయన తెలిపారు. ఈ వ్యూహాత్మక రంగాలన్నింటి లోనూ భారతదేశంతో కలిసి సహ- అభివృద్ధి. సహ-ఉత్పత్తిలో పాలుపంచుకోవాలని పోలాండ్ కంపెనీలను మోడీ ఆహ్వానించారు. అంతకుముందు, భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. వైశంకర్ పోలాండ్ ప్రధానమంత్రిటస్క్ తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందు కు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**2030 నాటికి వాణిజ్యం రెట్టింపు**

ప్రపంచానికి విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయడంతో పాటు 2030 నాటికి భారత్-పోలాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత స్థాయి నుంచి రెట్టింపు చేయాలని ఇరు దేశాల ప్రధానులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. కీలక, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలు, సైబర్ భద్రత, రక్షణ రంగంలో ఆవిష్కరణలకు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించారు.

**కీలక ఖనిజాలు, బ్యాటరీల రీసైక్లింగ్‌పై దృష్టి**

సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల పునర్వినియోగ పరిశ్రమల్లో --సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ముఖ్యంగా బ్యాటరీల రీసైక్లింగ్, అరుదైన భూ మూలకాల శుద్ధి ప్రక్రియలకు ప్రాధాన్యం ఇవ్వనున్నాయి. భూగర్భ శా స్త్రం గనుల తవ్వకం, కీలక ఖనిజాల రంగాల్లోనూ సహకారాన్ని విస్తరించేందుకు అవకాశాలను గుర్తించాయి. ఈ రంగాలకు సంబంధించి పరస్పర అవగాహన ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి.

**ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు**

స్వేచ్ఛాయుత, బహిరంగ, శాంతియుత, తియత, సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం కృషి చేయాలని ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి. భారత్-పోలాండ్ వ్యూహాత్మక భాగస్వా మ్యం లో అంతరిక్ష రంగంలో ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమల మధ్య సంబంధాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. పరస్పర ప్రయోజనాలను అందించే నిర్దిష్ట సహకార అవకాశాలను గుర్తించే ప్రయత్నాలను స్వాగతించారు. అన్ని రూపాల్లోని ఉగ్రవాదాన్ని, హింసాత్మక తీవ్రవాదాన్ని ఇరు దేశాలు తీవ్రంగా ఖండించాయి. సరిహద్దుల అవతలి నుంచి జరిగే ఉగ్రవాద కార్యకలాపాలపైనా ఆందోళన వ్యక్తం చేశాయి. గత ఏడాది ఏప్రిల్లో జమ్మూకశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదానికి నిధులు అందించే నెట్వర్క్ ను విచ్ఛిన్నం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

## ఇజ్రాయిల్ ఇండిపెండెన్స్ వేడుకలకు నరేంద్ర మోదీ

**ఇజ్రాయెల్ స్వాతంత్ర్య వేడుకలకు రావాలని ఆహ్వానం**

**కెప్టెన్ మచ్చార్‌తో కలసి జ్యోతి వెలిగించాలని పిలుపు**

**జెరూసలేం :** ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు గురువారం ప్రధాని మోదీతో ఫోన్లో మాట్లాడారు. వచ్చే ఏడాది ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. భారత పైలట్ స్మిత్ మచ్చార్‌తో కలసి వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా సంక్షోభం సైతం చర్చకు వచ్చింది. "నా స్నేహితుడు, భారత ప్రధాని మోదీతో మాట్లాడాను. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ధైర్యవంతుడైన భారత పైలట్ స్మిత్ మచ్చార్‌తో కలసి ప్రారంభించాలని కోరాను"అని నేతన్యాహు ఎక్స్ ప్లాట్‌ఫామ్‌పై వెల్లడించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇజ్రాయెల్, భారత్ కలసి పోరాడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేసినట్టు చెప్పారు.

# ఎవరెస్టు స్థాయిలో ఎల్ నినో ప్రభావం

**గతంలో ఎన్నడూ చూడనంత ప్రభావం**

**నవంబరు-జనవరి మధ్య అసాధారణ స్థాయికి ఉష్ణోగ్రతలు**

**సాధారణ సగటు కంటే 3.8 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం**

**డిసెంబరులో గరిష్ఠ స్థాయికి..: డబ్ల్యూఎంవో హెచ్చరిక**

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్‌నినో ప్రభావం గతంలో ఎన్నడూ చూడని తీవ్రస్థాయికి చేరుకోవచ్చని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) అంచనా వేసింది. ఈ ఏడాది నవంబరు నుంచి 2027 జనవరి మధ్యకాలంలో ఉష్ణమండల పసిఫిక్ ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ సగటు కంటే 3.8 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. డిసెంబరులో ఇది గరిష్ఠ స్థాయికి చేరుకోనుందని తెలిపింది. ఈ ఉష్ణోగ్రతల్లో 0.5 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువ పెరుగుదల ఉంటే డబ్ల్యూఎంవో ఎల్‌నినోగా ప్రకటిస్తుంది. ఈసారి ఏకంగా 3.8 డిగ్రీలు పెరుగుతుందని అంచనా వేయడం వాతావరణ నిపుణులను కలవరపెడుతోంది. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకోనున్నాయి. భారత్‌తో సహా దక్షిణ, ఆగ్నేయాసియాలోని పలు దేశాల్లో శీతాకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. వర్షపాతం గణనీయంగాతగ్గుతుంది. ఇది వ్యవసాయ రంగంతో పాటు తాగునీటి వనురులపైనా తీవ్ర ప్రభావం చూపనుంది. తూర్పు ఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే, దక్షిణాఫ్రికాలో పొడి వాతావరణం నెలకొంటుంది. ఉత్తర అమెరికా, కరేబియన్ ప్రాంతంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చు. మధ్య అమెరికా, దక్షిణ కరేబియన్, అమెజాన్ ప్రాంతాల్లో కరువు ముప్పు



పెరుగుతుంది. చాలా బలమైన ఎల్‌నినో సాధారణ ఉష్ణోగ్రతలను, వర్షపాత సరళిని దెబ్బతీస్తుంది. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొంటే, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవిస్తాయని డబ్ల్యూఎంవో పేర్కొంది. ప్రస్తుత పరిస్థితి గత నాలుగు దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న వాతావరణ చార్ట్ల అంచనాలకు మించి ఉందని డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో ఆందోళన వ్యక్తం చేశారు. 2026 చివరి నాటికి ఎల్‌నినో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, దాని ప్రభావాలు ఆ తర్వాత చాలాకాలం పాటు కొనసాగుతాయని అన్నారు. వాతావరణ ముప్పులను ఎదుర్కోవడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, తగిన నివారణ చర్యలు చేపట్టాలని ప్రపంచ దేశాలకు సెలెస్టే పిలుపునిచ్చారు.

# పశ్చిమాసియాలో మోహరించిన

**దుబాయ్ :** పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ భేరి మోగుతోంది. చమురు ట్యాంకర్లు, నౌకలపై ఇరాన్ దాడులు చేస్తుండటం, ఇరాన్‌పై మరోసారి భారీ దాడికి దిగాలని అమెరికా, ఇజ్రాయెల్ యోచిస్తున్నట్టుగా వస్తున్న వార్తలతో ఒకవైపు.. సౌదీ ఆరామ్‌కోపై హూతీల దాడులు, సౌదీ, యెమెన్ దళాల దాడులతో మరోవైపు తీవ్ర ఆందోళనకర పరిస్థితి కనిపిస్తోంది. దీంతో చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ఒక్కో బ్యారెల్ ధర 112డాలర్లకు చేరింది. హోర్ముజ్‌లో, ఎర్ర సముద్రంలో, సౌదీలో జరిగిన దాడుల్లో పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది కూడా ప్రభావితం కావడంపైనా ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఆరామ్‌కో చమురు కేంద్రంపై దాడులు**

సౌదీ అరేబియాలోని కీలకమైన ఆరామ్‌కో చమురు కేంద్రం, దమ్మామ్‌లోని కింగ్ ఫాహద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై హూతీలు గురువారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగారు. ఇరు ప్రాంతాల్లోనూ పేలుళ్లు సంభవించి, మంటలు చెలరేగాయి. దమ్మామ్ ఎయిర్‌పోర్టుపై జరిగిన దాడిలో ఒక భారతీయుడు సహా ఇద్దరు మృతిచెందారని, మరో ఇద్దరు భారతీయులు సహా 8మంది గాయపడ్డారని... ఆరామ్‌కో చమురు క్షేత్రంపై దాడిలో ఇంకో భారతీయుడు సహా పలువురు గాయపడ్డారని సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఎర్ర సముద్రంలో 14 మంది భారతీయులు ప్రయాణిస్తున్న పడవపై సౌదీ అరేబియా దాడి చేసిందని హూతీలు గురువారం ప్రకటించారు. జుఖర్ దీవి సమీపంలో భారతీయులున్న పడవపై సౌదీ దాడి చేసిందని, యెమెన్ నౌకాదళం వారందరినీ రక్షించిందని హూతీల ప్రతినిధి యహ్యా సరీ తెలిపారు. అయితే ఈ విషయాన్ని సౌదీగానీ, భారత్ గానీ ధ్రువీకరించలేదు. కాగా, సౌదీ దమ్మామ్ ఎయిర్‌పోర్టుపై హూతీల దాడులను భారత విదేశాంగ శాఖ ఖండించింది. పౌర, ఇంధన మౌలిక వసతులపై దాడులు సరికాదని పేర్కొంది.

**7చమురు నౌకలను దెబ్బతీశాం: ఇరాన్**

తాము చేసిన దాడుల్లో, సముద్రపు మందుపాతరల (సీమైన్స్)ను ఢీకొని 7 చమురు ట్యాంకర్లు దెబ్బతిన్నట్టు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్(ఐఆర్‌జీసీ) గురువారం ప్రకటించింది. గల్ఫ్‌లో నాలుగు చమురు నౌకలపై తమ నావికాదళం దాడి చేసిందని.. హోర్ముజ్‌లో సీమైన్లను ఢీకొని మూడు చమురు ట్యాంకర్లకు మంటలు అంటుకున్నాయని పేర్కొంది. అమెరికా ఇలాగే చమురు నౌకలను హోర్ముజ్ దాటించడానికి ప్రయత్నిస్తుంటే.. పశ్చిమాసియాలోని ఆ దేశ సైనిక స్థావరాలపై దాడులకు దిగుతామని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. హోర్ముజ్‌లో ఒమన్ తీరానికి సమీపంలో కువైట్ జెండాతో ప్రయాణిస్తున్న అల్ దస్మా చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడి జరిగింది. ఆ నౌకలో 21 మంది భారతీయులు సహా 40 మంది వరకు సిబ్బంది ఉన్నట్టు గుర్తించారు. అయితే ఈ దాడిలో ప్రాణనష్టమేదీ జరగలేదు.

**ఇరాన్‌పై మళ్లీ భారీ దాడులకు యోచన!**

త్వరలో ఇజ్రాయెల్‌లో సాధారణ ఎన్నికలు, అమెరికాలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఇజ్రాయెల్‌లో ఎన్నికలు నెతన్యాహుకు, అమెరికాలో ఎన్నికలు ట్రంప్‌కు కీలకంగా మారాయి. ఈ క్రమంలో ప్రజల్లో మద్దతు పెంచుకునేందుకు వారు ఇరాన్‌పై మరోసారి భారీ స్థాయిలో దాడులకు దిగవచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

**112 డాలర్లకు చేరిన చమురు..**

ఇరాన్‌పై అమెరికా దాడులతో హోర్ముజ్‌లో రవాణా నిలిచిపోవడం, ఇటు ఎర్రసముద్రంలో సమస్యలతో అంతర్జాతీయంగా చమురు రవాణాపై ప్రభావం పడింది. చమురు ధరలు ఎగిసిపడుతున్నాయి. గురువారం ఏకంగా బ్యారెల్‌కు 112 డాలర్లకు చేరాయి. మరోవైపు, హూతీలు ఇటీవల సౌదీలోని కీలక విమానాశ్రయాలు, చమురు క్షేత్రాలపై దాడులు మొదలుపెట్టారు. కీలకమైన బాబ్ అల్ మందేబ్ జలసంధిపై పట్టు సాధించారు. దీనివల్ల కూడా చమురు ధలు పెరుగుతున్నాయి.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ఎల్ నినో ప్రభావం తో నీటి సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మండల ఇంచార్జ్ మాచర్ల ప్రతాప్ మాదిగ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల పోరాటంతో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ విద్యార్థులు విద్య ద్వారానే అందిపుచ్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు – బోడ ఆదిత్య మాదిగ, అధికార ప్రతినిధి – వల్లాస్ ప్రవీణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి – బోడ నవదీప్ మాదిగ, ఉపాధ్యక్షులు – బోడ రోహిత్, బోడ లోకేష్, కోశాధికారి – బోడ ప్రదీప్, కార్యదర్శులు – బోడ సుమధుర్, బోడ పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు




**శాలిగౌరారం :** శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం తెలంగాణ పోరాట యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతిని ముదిరాజ్ కులస్థులు ఘనంగా నిర్వహించారు. అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నాయకులు అన్నెబోయిన సుధాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదల కోసం పోరాడిన వీరుడు సాయన్న అని అన్నారు. అయన ఆశయ సాధన కోసం ముదిరాజులు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతి సత్యనారాయణ పడాల రమేష్, పడాల వెంకన్న, నూతి నాగరాజు, పోల్దాసు నరేష్, పడాల నారాయణ, వాడపల్లి శివరాజు, బోల్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు అందని చేయూత , ఆసరా పెన్షన్లు



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దసరాకు చేయూత పెన్షన్లు ఇస్తామని చెప్పి, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికుల నుండి వేలాది దరఖాస్తులు తీసుకుని, దసరా వెళ్లినా ఏ ఒక్కరికీ పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభించలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య విమర్శించారు. తుంగతుర్తి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మొదట ఆగస్టు 15న ఇస్తామని చెప్పి, తర్వాత సెప్టెంబర్ 15కి వాయిదా వేసి, చివరకు దసరాకు తప్పనిసరిగా ఇస్తామని చెప్పి దరఖాస్తులు తీసుకుని ఎదురుచూసిన లబ్ధిదారులకు నిరాశే ఎదురైందన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మూడేళ్లు పూర్తవుతున్నా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. విజ్ఞులు, మేధావులు, పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు.. ఇలా ప్రతి ఒక్కరికీ వాయిదాలు వేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే దసరా సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో జరిగిన స్వల్ప ఘర్షణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఘర్షణకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం, సర్పంచ్ మేడదుల రమేష్, ఉప సర్పంచ్ పాండవుల మహేష్, ఇరుగు వేణు పాల్గొన్నారు.

## భజన కళాకారులకు చిడతలు, వస్త్రాలు, గజ్జెలు పంపిణీ



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంకి చెందిన భజన కళాకారుల బృందంనకు శ్రీ సీతారామచంద్ర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో కొత్త చిడతలతో తొలిసారి భజన కార్యక్రమం చేశారు. అనంతరం చాడ రమేష్ చందర్ రెడ్డి, సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ చాడ కవిత చేతుల మీదుగా కళాకారులకు చిడతలు, వస్త్రాలు, గజ్జెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ వడ్లకొండ వెంకన్న,ఆలయ ధర్మకర్త శేషం జగన్ మోహన్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండ కలెక్టర్ చంద్ర శేఖర్ కీ లక ఆదేశం,



**ప్రజా దీవెన, నల్లగొండ:** ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో ప్రజలు నీటికీ ఇబ్బందులు పడ కుండా ఉన్న నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించు కోవ డంతోపాటు, నీటి సంరక్షణ చర్య లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇం దు లో భాగంగా అధికారులు ముం దుగా జిల్లాలో ప్రస్తుతం అందు బాటులో ఉన్న నీటి వనరులు, నీటి నిలువలపై ఆడిట్ నివేదిక లు సమర్పించాలని ఆదే శించా రు. గురువారం అయన తన చాంబర్లో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, విద్యుత్, పం చాయతీరాజ్ , పబ్లిక్ హెల్త్ తది తర శాఖల అధికారులతో పాటు, శాస్త్రవేత్తలతో ఎల్ నినో కారణం గా భవిష్యత్తులో తాగు నీటి పరి స్థితిపై సమావేశం నిర్వహించా రు. ఐఐటి, హైదరాబాద్ ప్రొఫెసర్ స తీష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యా ప్తంగా ఎల్ నినో ప్రభావం వల్ల తా గునీరు సాగునీరు ,విద్యుత్తు, వ్య వసాయం తదితర రంగాలపై ప్ర భావం ఉందని, అయితే ప్రస్తుతం ఉన్న నీటి వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకో వ డం ద్వారా నీటిని ఎలా సద్విని యోగం చేసుకోవాలో నీటి సం రక్షణ చేపట్టాలో సమర్థవంతంగా నీటిని వినియోగించుకోవడం, అ వసరమైన సమయాల్లో తక్కువ గా వినియోగించుకోవడం, నీటిని పొదుపు చేయడం వంటి చర్య లు చేపడితే సమస్య నుంచి బ యటపడవచ్చని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 7 మండలాలలో సాధారణ వర్షపాతం ఉ న్నప్పటికీ రాబోయే రోజుల్లో నీటి స్థాయిలు తగ్గే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నీటిని పొ దుపుగా, జాగ్రత్తగా వాడుకోవ డం, అదే సమయంలో నీటి సం రక్షణ కార్యక్రమాలను చేపట్టడం వంటివి చెయ్యాలని, ఇందుకు గాను ప్రజల్లో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని , ఇం దులో భాగంగా జిల్లాలోని ప్రతి గ్రామం, మండలం, మున్సిపల్ ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులు, వాటిలో అందుబాటు లో ఉండే నీటి వివరాలను తక్షణ మే సేకరించి సమర్పించాలని చె ప్పారు. రాబోయే వానకాలం వర కు నీటిని జాగ్రత్తగా వినియోగిం చుకోవాల్సిన అవసరం ఉందని, ఒకవేళ ఎక్కడైనా నీటిని వృధా చేస్తే భవిష్యత్తులో తాగునీటికి కూడా ఇబ్బందులకు పడే అ వ కాశాలు ఉన్నాయన్న విషయం స్పష్టంగా ప్రజలకు తెలియజేయా లని చెప్పారు. ఈ విషయం ప్రతి గ్రామానికి, ప్రతి మనిషికి చేరాల్సి న అవసరం ఉ ందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ఆ ర్ డబ్ల్యూఎస్ అధికారులు ప్రతి గ్రామంలో నీటి వనరులన్నింటిని ఆడిట్ చేసి నివేదిక సమర్పించా ల్సిందిగా ఆదేశించారు. తాగునీ టిని సరఫరా చేసే పైప్లైన్ లీకేజీ లు ఉండకూడదని, తాగు నీరు వృధా లేని గ్రామాలు, ప్రాంతాల ను గుర్తించి వాటిని " నీటి వృధా లేని గ్రామాలు, జోన్లుగా ప్రకటిం చాలని" చెప్పారు.

స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, పబ్లి క్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరా వు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధి కారులు, ట్రాన్స్కో అధికారులు డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఇతర సం బంధిత అధికారులు ఈ సమా వేశానికి హాజరయ్యారు.

### ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

నల్లగొండ: పత్తి రైతులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్ట ర్ బి .చంద్ర శేఖర్ చెప్పారు. గు రువారం అయన నల్గొండ జిల్లా మునుగోడు సమీపంలోని సల్సా ర్ బాలాజీ జిన్నింగ్ మిల్లులో ఏ ర్పాటుచేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప త్తి, ఇతర వివరాలను అడిగి తె లుసుకున్నారు. సిసిఐ అధికారు లు, రైతులు, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి అమ్ము కునేందుకు స్లాట్ బుకింగ్ లో ఏ మైనా సమస్యలు ఉ న్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావా లని చెప్పారు. పత్తి తేమ శాతాన్ని పరిశీలించి ఎంత ఉందని అడిగి తెలుసుకు న్నారు. కాగా ప్రస్తుతము ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు ప్రభుత్వం ప్రక టించిన మద్దతు ధరకు మించి కొ నుగోలు చేస్తున్నారని, క్వింటాలు పత్తి 9160/-రూపాయలకు కొ నుఎగోలు చేయడం జరుగుతు న్నదని ప్రైవేట్ వ్యాపారస్తులు జి ల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చా రు. రైతుల నుండి అలాగే కొను గోలు కేంద్రం నిర్వాహకుల నుండి సమస్యలను కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు. తూకం ఎలా చేస్తు న్నారని అడుగుతూ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, సిసి ఐ కొనుగోలు కేంద్రం రిజిస్టర్ కు జిన్నింగ్ మిల్లు రిజిస్టర్ కు తేడా ఉండకుండా చూడాలన్నారు. తూకం, ధరల్లో తేడా లేకుండా కొ నుగోలు చేయాలని చెప్పారు.



పక్కనే ఉన్న పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడినుం డి వచ్చారని?ఎకరాకు ఎన్ని క్విం టాళ్లు వస్తుందని? ప్రస్తుతం గ్రా మాలలో భూగర్భ జలాల పరిస్థి తి ఎలా ఉందని? గత యాసంగి లో ఎలాంటి పంటలు వేశారని అ డిగి తెలుసుకున్నారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొ ని రానున్న యాసంగిలో రైతులు నీరు అందుబాటులో ఉన్నచోట వరి వేయకుండా జొన్నలు, సజ్జ లు, పుచ్చకాయ, కూరగాయలు వంటి పంటలను వేసుకోవాలని, సమిష్టి వ్యవసాయం చేసేందుకు ముందుకు వస్తే రైతులు వారి పం టకి తగ్గట్టుగా అమ్ముకునేందుకు జిల్లా యంత్రాంగం తరపున ఏ ర్పాటు చేస్తామని, ఈ విషయం పై ప్రణాళిక రూపొందించాలని జి ల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను, అలాగే డిసీఓ మమ త, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛా యాదేవిలను ఆదేశించారు. వేస విలో రైతులు కూరగాయలు లాం టివి పండిస్తే నిలువ ఉంచుకునేం దుకు ఆలోచించాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాములను మిల్లెట్స్ నిల్వ ఉంచుకునేందుకు సిద్ధం చేయా లని చెప్పారు. అలాగే పంట పం డించగానే రైతులు అమ్ముకునే వి ధంగా వారికి మార్కెటింగ్ అ నుసంధానం చేసేలా చూడాలని మార్కెటింగ్ శాఖ ఏడిని ఆదే శించారు. మినుములు, కుసు మ, ఆముదం వంటి పంటలు కూడా పండించేందుకు మునుగో డు ప్రాంతంలో భూములు అను కూలంగా ఉన్నందున సమిష్టి వ్య వసాయం చేయడం ద్వారా ప్రతి రైతు మార్కెట్ కు వెళ్లకుండా ఉ న్నచోటనే అమ్ముకునేందుకు అవ కాశం ఉంటుందని, మార్కెట్ ను కల్పించే ఏర్పాటు చేసేలా చర్య లు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నీరు ఉన్నచోట మిల్లెట్స్ తో పాటు, కూరగాయ లు పండించే రైతులకు సబ్సిడీపై బిందు, తుంపర పరికరాలతో పాటు ,విత్తనాలు కూడా సబ్సిడీ పై ఇచ్చే ఏర్పాటు చేస్తామని, రై తులు ముందుకు వచ్చి స్వల్ప కాలంలో కాలంలో పండే పంట లు వేసుకోవాలని చెప్పారు. రై తులకు సబ్సిడీపై విత్తనాలు, సౌ కర్యాలతో పాటు, మార్కెటింగ్ అ నుసంధానం, ప్రాసెసింగ్ యూని ట్లకు ప్రణాళిక రూపొందించాలని జిల్లా వ్యవ సాయ అధికారిని ఆ దేశించారు. జిల్లా వ్యవసాయ అ ధికారి వినో ద్ కుమార్, మా ర్కె టింగ్ ఏ డి ఛాయాదేవి, డిసిఓ మమత, సిసిఐ అధికారులు, త దితరులు ఉన్నారు.

## పండగ సాయన్న 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాలకు చెంది న పండగ సాయన్న 174వ జ యంతిని గురువారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథతో కలిసి హాజరై పం డగ సాయన్న చిత్రపటానికి పూ లమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజానికి పండగ సాయన్న చేసిన త్యాగాలు, సేవలు మరియు ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన పడిన తపన తరతరాలకీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సంజీవ, జిల్లా బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, సోమ మల్లయ్య, లక్ష్మి నారాయణ, రమణ ముదిరాజ్, పిశ్రీనివాస్,యన్. సత్యనారాయణ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎ. సంజీవయ్య, మిర్యాలగూడ ఏబీసీడీఓపి. ఎస్తేర్, స్థానిక హా స్టల్ సంక్షేమ అధికారులు, కలెక్టరే ట్ సిబ్బంది మరియు బీసీ సం ఘాల నాయకులు పాల్గొన్నా రు.







# ధాన్యం కొనుగోళ్లలో దళారుల దందా

**రైతులను నిండా ముంచుతున్న కొనుగోలు కేంద్రాల జాప్యం**

**దాడులు, కేసులు, ఆర్ఆర్ యాక్ట్లతో మిల్లర్లలో ఆందోళన**

**ఎల్‌నినో దెబ్బకు పడిపోయిన దిగుబడులు**

**కొనుగోలు కేంద్రాల నిర్వహణ లోనూ ఇబ్బందులే**

**గోదాములు ఖాళీ లేక నిల్వల కు ఆటంకం**

**నష్టాల సుడిగుండంలో అన్న దాతలు**



**ప్రజా దీవెన, నల్లగొండ:**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ధాన్యం కొను గోళ్ల వ్యవహారం రైతులకు శాపం గా మారుతోంది. ప్రభుత్వం కొను గోలు కేంద్రాలను సకాలంలో ప్రా రంభించకపోవడం, ప్రారంభిం చి న చోట్ల కూడా కొనుగోళ్లు మొ ద లుపెట్టడంలో జాప్యం చేయడం తో అన్నదాతలు తీవ్ర ఇబ్బం దు లు ఎదుర్కొంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయి స్తున్న రైతులను వారు నిలువు నా దోచుకుంటున్నారనే ఆం దో ళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ధాన్యం కొనుగోళ్ల వ్యవ స్థపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

### మిల్లులు మూత.. కొనుగోళ్లకు బ్రేక్

ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర పోషించే ప్రముఖ రామలక్ష్మణన్, కనకమహాలక్ష్మి, సుమాంజలి, గౌ తమి తదితర రైస్ మిల్లులు మూ తపడటం సమస్యను మరింత జ టిలం చేసింది. ఉదాహరణకు న ల్లగొండ మండలంలోనే సుమారు 80 వేల టన్నుల ధాన్యం దిగుబ డి వస్తుండగా, అందుకు అనుగు ణంగా కొనుగోళ్లు జరగకపోవడం రైతులను ఆందోళనకు గురిచే స్తోంది.

### షార్ట్‌ఫాల్ వరకే కొనుగోళ్లు.. రైతు లకు తప్పని కష్టాలు

నల్లగొండ జిల్లా కేంద్రం స్థానికంగా బాలాజీ, సాయి వెంకటేశ్వర, వెం కటసాయి, మహావీర్ రైస్ మిల్లు లు ఉన్నప్పటికీ, అవి ధాన్యం కొ నుగోళ్లకు ఆసక్తి చూపడం లేద న్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి బాకీగా ఉన్న షార్ట్ ఫాల్ పరిమితి మేరకే ధాన్యం తీ సుకుంటూ, ఆ తర్వాత కొను గో ళ్లకు గేట్లు మూసేస్తున్నారనే విమ ర్శలు వ్యక్తమవుతున్నాయి. దీం తో చేతికొచ్చిన పంటను అమ్ము కునేందుకు రైతులు నానా తం టాలు పడుతున్నారు. ఒకవైపు కొనుగోలు కేంద్రాల జాప్యం, మ రోవైపు మిల్లుల నిరాసక్తత, ఇం కోవైపు దళారుల దందా వెరసి అన్నదాతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

### ప్రభుత్వానికి పెను సవాలుగా ధాన్యం కొనుగోళ్లు

ధాన్యం కొనుగోళ్లలో నెలకొన్న ఈ పరిస్థితులు ప్రభుత్వానికి పెద్ద స వాలుగా మారే అవకాశముందని పరిశీలకులు అభిప్రాయపడు తు న్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా, దళారుల దోపిడీకి అ డ్డుకట్ట వేసేలా అధికారులు తక్ష ణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రా లను పూర్తిస్థాయిలో అందుబా టులోకి తీసుకువచ్చి, ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయక పో తే రైతుల కష్టాలు మరింత తీవ్ర మయ్యే ప్రమాదం ఉందనే ఆందో ళన వ్యక్తమవుతోంది.

### ధాన్యం కొనుగోళ్లలో అంతు లేని సమస్యలు

ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం రై తులకు కంటిమీద కునుకు లే కుండా చేస్తోంది. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో దిగుబడులు గ ణనీయంగా తగ్గిపోవడం, మరో వైపు కొనుగోలు కేంద్రాల్లో ఎదుర వుతున్న సమస్యలు అన్నదా తలను ఆందోళనకు గురిచేస్తు న్నాయి.



దీనికి తోడు ధాన్యం కొ నుగోళ్లలో జాప్యం, గోదాముల్లో నిల్వల సమస్యలు, మిల్లర్లపై వ రుస దాడులు, కేసులు, ఆర్ఆర్ యాక్ట్ చర్యల నేపథ్యంలో మొ త్తం వ్యవస్థ ఒత్తిడిలో పడినట్లు కనిపిస్తోంది.

### మిల్లర్లపై చర్యలు.. కొనుగోళ్లపై ప్రభావం?

గత ఏడాది నుంచి రైస్ మిల్లుల పై దాడులు, కేసులు, బకాయిల వసూలుకు ఆర్ఆర్ యాక్ట్ చర్య లు కొనసాగుతున్నాయన్న ఆం దోళన మిల్లర్లలో నెలకొంది. మ రోవైపు తడిసిన ధాన్యం, నాణ్య త ప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యం, ఎఫ్ఏక్యూ నిబం ధనల నిర్వహణ వంటి అంశాలు కొనుగోళ్లను మరింత సంక్లిష్టం చే స్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, ఇ తర పరిస్థితుల కారణంగా కొన్ని సందర్భాల్లో నాణ్యత ప్రమాణా ల విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబం ధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

### అధికార యంత్రాంగం తీరుపై విమర్శలు

వాతావరణ పరిస్థితులు, ధాన్యం నాణ్యత, సాంకేతిక సమస్యలు ఒకవైపు ఉంటే.. కొనుగోళ్ల నిర్వ హణలో అధికారుల జాప్యం మ రోవైపు రైతులకు భారంగా మా రుతోందన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలను సిద్ధం చే యడం, ధాన్యం నిల్వలకు అ వసరమైన ఏర్పాట్లు చేయడం, మిల్లర్ల సమస్యలకు పరిష్కారా లు చూపడంలో మరింత చొరవ అవసరమని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

### గోదాముల్లో నిల్వలు.. కొత్త ధాన్యానికి స్థలం ఎక్కడ?

గతంలో గోదాముల్లో పేరుకు పో యిన సుమారు లక్ష టన్నుల ధా న్యాన్ని వేలం వేయకపోవడంతో నిల్వ సామర్థ్యం పూర్తిగా విని యోగంలోకి వచ్చిందని తెలు స్తోంది. దీంతో ప్రస్తుత సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ని ల్వ చేయడానికి అవసరమైన స్థ లం అందుబాటులో లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారిం ది. కొనుగోళ్లను వేగవంతం చే యాలంటే ముందుగా గోదాము ల్లో పేరుకుపోయిన నిల్వలపై ని ర్ణయం తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ నిల్వ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

### ముందుచూపు లేని ప్రణాళికతో రైతులకు నష్టం?

గోదాముల కొరతను దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అ యితే కొనుగోళ్ల జాప్యానికి సం బంధించి అధికారుల వివరణ అందుబాటులో లేకపోవడంతో దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఏదేమైనా, సమస్యలన్నీ ఒకేసారి చుట్టుముట్టడంతో రైతులు పం డించిన ధాన్యాన్ని విక్రయించేం దుకు ఇబ్బందులు పడుతున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధి కార యంత్రాంగం సమన్వ యం తో స్పందించి కొనుగోలు కేంద్రా లను పూర్తిస్థాయిలో పనిచే యిం చేలా చర్యలు తీసుకోవాలి. గో దాముల సమస్యను పరిష్కరిం చి, నాణ్యత ప్రమాణాలపై స్పష్ట తనిస్తూ, రైతులకు సకాలంలో గిట్టుబాటు ధర అందేలా చూడా లి. లేదంటే ఇప్పటికే తగ్గిన దిగు బడులతో నష్టపోయిన అన్న దాతలకు ధాన్యం విక్రయ సమ స్యలు మరింత భారంగా మారే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

---

## ప్రజలు సరైన సమాధానంతో ఎన్యూమరేటర్లకు సహకరించాలి

**జనగణనలో 40 రకాల వివరా ల సేకరణ**

**జన గణనలో తప్పులు దొర్ల కుండా నిర్వహించాలి**

**అధికారులకు రెండురోజుల పా టు శిక్షణ తరగతులు నిర్వహణ**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్**




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** జనగణనలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో జన గణనపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా , డివిజనల్ స్థాయి అధికారులు, చార్జ్ ఆఫీసర్లుకు (తహసీల్దార్లు), అదనపు చార్జ్ ఆఫీసర్లు (ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు) రెండు రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన గణన రెండో దశ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్, విధివిధానాలు మరియు అధికారుల బాధ్యతల గురించి వివరించారు. జన గణన రెండో దశను 2027, జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన (Self Enumeration): 2027 జనవరి 10 నుంచి జనవరి 24 వరకు,

జన గణన 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని, అలాగే 2027 ఫిబ్రవరి 28 న రాత్రి ఇళ్లు లేని వారిని గణించడం జరుగుతుందని, రివిజనల్ రౌండ్ (Revision Round): 2027 మార్చి 1 నుంచి మార్చి 5 వరకు నిర్వహించడం జరుగుతుందని, జన గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ప్రతి గృహ యజమానిని సంప్రదించి మొత్తం (40) ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని,ప్రజలు ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనాభా గణన విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాల ని కోరారు.జనాభా గణన ప్రక్రియ ను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స మర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమ న్వయంతో పనిచేయాలని సమా వేశంలో సూచించారు.దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మా వి, డి ఆర్ వో దశరథ, సిపిఓ శ్రీని వాస్ నాయక్, హైదరాబాద్ నుం డి ట్రైనర్లు ఏ. వినయ్,గీతలు హాజరయ్యారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ప్రజా దీవెన, నకిరేకల్:** నకిరేకల్ ప్రభుత్వ ఆ సుపత్రి ద్వారా ప్రజలకు మెరు గై న వైద్య సేవలు అందించాలని జి ల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆస్ప త్రి వైద్యులను ఆదేశించారు. గు రువారం ఆయన నకిరేకల్ లోని వంద పడకల ప్రభుత్వ ఆసుప త్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టర్, ఆసుపత్రి ద్వారా అం ది స్తున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్ట ర్ శోభ, ఇతర డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు . డాక్ట ర్లు సిబ్బంది హాజరు, ఫార్మసీ, ఎ మర్జెన్సీ వార్డు, లేబర్ రూమ్, స్టో ర్ రూమ్, గైనిక్ వార్డులను తని ఖీ చేశారు. డాక్టర్లు ,సిబ్బంది సమయపాలన పాటించాలని, అలాగే ఆసుపత్రికి వచ్చిన వారందరికీ మంచి వైద్య సేవలందించాలని చెప్పారు. ఆ సుపత్రిలో శానిటేషన్ సమస్యల ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వానికి ఇదివరకే నివేదించ డం జరిగిందని తెలిపారు. పా ర్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాటు చే యాలని, ఆస్పత్రి ఆవరణలో లై టింగ్, నీటి సరఫరా, పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని, ఎక్క డపడితే అక్కడ చేత వేయకుం డా చూడాలని, వినియోగించిన సిరంజీలు, ఇతర చెత్త ను జాగ్ర త్తగా డిస్పోజ్ చేయాలని చెప్పా రు. డాక్టర్లు,నర్సింగ్ స్టాఫ్,ఇతర సిబ్బంది సమయానికి రావాలని, విధులు సక్రమంగా నిర్వహించా లని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆయా వార్డులోని రోగులతో మాట్లాడుతూ డాక్టర్లు ఎలా సేవలందిస్తున్నారని? ఆసు పత్రి ఎలా ఉందని? అడిగి తెలు సుకున్నారు .ఆసుపత్రి ద్వారా ని ర్వహించిన సాధారణ ప్రసవాలు సిజేరియన్ ప్రసవాల గురించి అ డిగి తెలుసుకున్నారు

# సీపీఎం అగ్రనేతల ఆందోళన

ఎండిన పంటలు, అప్పుల భారంతో రైతులకు దిక్కే ది ?
ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం,
పెట్టుబడులు కూడా ద క్కని దుస్థితి
సీఎం సహా మంత్రులంతా క్షేత్ర స్థాయిలో పర్యటించాలి
సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు
నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
కేంద్రంపై ఒత్తిడికి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి

**ప్రజా దీవెన, నల్లగొండ:** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అన్నదాతలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని, ఎండిపోయిన పంటలతో రైతులు పెట్టి న పెట్టుబడులు కూడా తిరిగి పొందలేని దుస్థితి ఏర్పడిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో స భ్యుడు బి.వి. రాఘవులు ఆవే ద న వ్యక్తం చేశారు. నష్టపోయిన రై తులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. ము ఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ క్షేత్రస్థాయిలో ప ర్యటించి, పొలాల్లో నెలకొన్న వా స్తవ పరిస్థితులను స్వయంగా ప రిశీలించాలని కోరారు. గురువా రం నల్లగొండ పట్టణంలోని 14వ డివిజన్ పరిధిలో ఉన్న చర్లపల్లి గ్రామంలో ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయ కులు, రైతు సంఘం ప్రతినిధు ల తో కలిసి రాఘవులు పరిశీలించా రు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తె లు సుకున్నారు.



**వరి పంటకు తీవ్ర నష్టం..**
**పెట్టుబ డులు కూడా దక్కని పరిస్థితి**

ఈ సందర్భంగా రాఘవులు మా ట్లాడుతూ చర్లపల్లిలో ప్రధానంగా వరి, పత్తి పంటలను సాగు చేశా రని, వర్షాభావంతో వరి పంట పరిస్థితి మరింత దారుణంగా మా రిందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా ఎండిపోయిం దని, ధాన్యం గింజలు సైతం సరిగా ఏర్పడని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. మరోసారి నీరు అందితే చేతికొచ్చే అవకాశం ఉన్న పంటలు కూడా ఎండిపోవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, పెట్టుబడులు పె ట్టి పంట దిగుబడిపై ఆశలు పెట్టు కున్న రైతులకు చివరికి ఖర్చులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా చిన్న, స న్నకారు రైతులు ఈ సంక్షోభా న్ని ఎలా తట్టుకుంటారని ప్రశ్నిం చారు. పంట నష్టంతో రైతు కుటుంబాల జీవనోపాధి ప్రమాదం లో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.



**పత్తి పంటపైనా వర్షాభావం ప్రభా వం**

పత్తి చేలు పైకి పచ్చగా కనిపిస్తు న్నప్పటికీ ఆకులు వాడిపోతున్నాయని, కాయలు ఎండిపోయి రాలిపోతున్నాయని రాఘవులు వివరించారు. మరో వారం రోజు ల పాటు వర్షాలు కురవకపోతే ప త్తి పంట కూడా పూర్తిగా దెబ్బతి నే ప్రమాదం ఉందని హెచ్చరించా రు. భవిష్యత్తులో వర్షాలు పడ తాయనే భరోసా లేని పరిస్థితు ల్లో రైతులకు ప్రభుత్వం ఎలాంటి సహాయం అందించనుందో వెంట నే ప్రకటించాలని డిమాండ్ చేశా రు.

**కేబినెట్‌లో చర్చలకే పరిమితం కావొద్దు**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల పై కేబినెట్‌లో చర్చించడం అవసరమేనని, అయితే సమావేశ మందిరాల్లో కూర్చొని సమీక్షలు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయి లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తిగా అర్థం చే సుకోలేరని రాఘవులు అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 315 మండలాలు తీవ్ర వర్షాభావ ప రిస్థితులను ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారని పేర్కొన్నారు.

మంత్రులందరూ జిల్లాల్లో పర్య టించి ఎండిపోయిన పంటలను పరిశీలించాలని, రైతులతో మా ట్లాడి నష్ట తీవ్రతను అంచనా వేయాలని సూచించారు. రైతుల ను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను వెంటనే ప్రకటించాలని కోరారు.

**రైతుల సం క్షోభంపైనా దృష్టి పెట్టాలి**

రాబోయే రోజుల్లో తాగునీటి కొర త ఏర్పడకుండా ప్రభుత్వం ముం దస్తు చర్యలు చేపట్టడం అవస ర మేనని రాఘవులు అన్నారు. అ దే సమయంలో ప్రస్తుత పంట న ష్టాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. పెట్టు బడులు చేతికి రాకపోతే కు టుంబ పోషణ, రోజువారీ అవసరా లు తీర్చుకోవడం కూడా రైతుల కు కష్టమవుతుందని పేర్కొన్నా రు.

**కేంద్రంపై ఒత్తిడికి అఖిలపక్ష భేటీ నిర్వహించాలి**

కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు నిధులు కోరినట్లు వార్తలు వస్తున్నాయని రాఘవు లు తెలిపారు. అయితే రాష్ట్రా నికి అవసరమైన సహాయం అందుతుందనే స్పష్టత లేదని పే ర్కొ న్నారు. కేంద్రం నుంచి నిధులు సాధించేందుకు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన వద్ద ఉన్న వన రు ల నుంచి తక్షణ సహాయంగా రైతులకు ఎంత మొత్తాన్ని కేటా యించనుందో కూడా స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టాలపై రైతు సంఘాలతో చర్చించి, బాధితులకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఇది సాధారణ పరిస్థితి కాదు.. అత్యవసరంగా స్పందించాలి**

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు సాధారణమైనవి కావని, రైతు లను ఆదుకునేందుకు ప్రభుత్వం అత్యవసర ప్రాతిపదికన స్పం దించాలని రాఘవులు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలు, అఖిలపక్ష సమావేశం, రైతు సం ఘాలతో చర్చలు నిర్వహించి పం ట నష్టపోయిన వారికి తగిన స హాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్య ట నలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య ద ర్శివర్గ సభ్యులు జూలకంటి రం గారెడ్డి, పోతినేని సుదర్శన్, తీ గల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్య లు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు వీరపల్లి వెం కటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, దండం పెల్లి సత్తయ్య, కొండ అనురాధ, జిల్లా సీనియర్ నాయకులు ఉ ట్కూరి నారాయణరెడ్డి, పట్టణ క మిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, గాదె నరసిం హ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కన్నెకంటి సత్యనారాయణ, సర్దార్ అలీ, మండల కమిటీ స భ్యులు పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్, గ్రామ శాఖ స భ్యులు గౌరీదేవి, మధుసూదన్, సలీం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం, పండుగ సాయన్న
# పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం





**సామాజిక న్యాయం, సమాన త్వం కోసం మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి**

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్ర సాద్ కుమార్**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** అణ గారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరా లకు అందించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సు ఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్ పిలుపుని చ్చారు. కొమురం భీం, పండుగ సాయన్న ముదిరాజ్ సాగించిన వీరోచిత పోరాటాలు నేటి తరా నికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభలోని దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్‌లో వీరయోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి, ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సాగించిన పోరాటాలను స్మరించుకున్నారు.

**దోపిడీ, అసమానతలపై పోరాట మే వారసత్వం: గుత్తా**

ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నేల పోరాటాలకు, త్యాగాలకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల చరిత్రను యువతకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఆదివాసీల హక్కుల కోసం, అడవి, భూమి, నీటిపై వారి హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. లి'జల్, జంగల్, జమీన్'లి నినాదంతో ఆదివాసీల ఆత్మగౌరవం, స్వేచ్ఛ, హక్కుల కోసం ఆయన సాగించిన ఉద్యమం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. అదేవిధంగా పండుగ సాయన్న ముదిరాజ్ పేదలు, బలహీన వర్గాలపై జరిగిన దోపిడీ, అన్యాయాలను ఎదిరించిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ ఇలాంటి మహనీయుల పోరాటాలు స్ఫూర్తినిచ్చాయని గుత్తా గుర్తుచేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం సాగిన ఉద్యమంలో సామాజిక న్యాయం కీలక ఆకాంక్షగా నిలిచిందన్నారు. మహనీయుల జయంతులను నిర్వహించడంతోనే బాధ్యత ముగిసిపోదని, వారు కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల యువతకు విద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వారి చరిత్రను పుస్తకాలకే పరిమితం చేయకుండా ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే అర్పించినట్లవుతుందని స్పష్టం చేశారు.

**ఆదివాసీ హక్కుల పోరాటానికి కొమురం భీం ప్రతీక: స్పీకర్**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కొమురం భీం ఆదివాసీల ఆరాధ్యుడని, 'గోండు బెబ్బులి'గా పేరుగాంచిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. అడవితల్లి ఒడిలో పుట్టిన ఆత్మగౌరవానికి ఆయన ప్రతీకగా నిలిచారని, ఆదివాసీ హక్కుల కోసం ఎగిసిన తిరుగుబాటు జెండా అని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరిస్తూ పేద రైతులు, ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ, వ్యూహ నైపుణ్యం నాటి పాలకులకు సవాలుగా నిలిచాయని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీల విద్య, సంక్షేమం, ఉపాధి అవకాశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పీకర్ పేర్కొన్నారు. గిరిజన గురుకులాలు, ఆదివాసీ యువతకు ఉన్నత విద్య, విదేశీ విద్యావకాశాలు, జోడేఘాట్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు కొమురం భీం ఆశయాల సాధనకు దోహదపడతాయని వివరించారు.

**పేదల పక్షాన నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్న**

పండుగ సాయన్న ముదిరాజ్ నాటి నిరంకుశ పాలన, దొరల దోపిడీ, సామాజిక అన్యాయాలను ఎదిరించిన తెలంగాణ వీరుడని గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. పేదల భూములను లాక్కోవడం, బలహీన వర్గాలపై అణచివేత, మహిళల పట్ల అవమానకర ప్రవర్తన వంటి అన్యాయాలను సహించకుండా ప్రజల పక్షాన నిలిచిన ధైర్యశాలి అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. వారి త్యాగాలు, పోరాటాల నుంచి స్ఫూర్తి పొంది సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవంతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన మండలి కార్యదర్శి డా. నరసింహాచార్యులు, శాసనసభ కార్యదర్శి ఆర్. తిరుపతి పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో వైభవంగా
# 'లక్షపుష్పార్చన'



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం ఏకాదశి పర్వదినం సందర్భంగా.. లక్ష్మీనారసింహులకు 'లక్షపుష్పార్చన' కైంకర్యాన్ని ఆలయ అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, విశేషమైన బంగారు, వజ్ర వైఢూర్యాభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించి స్వర్ణవేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన చామంతులు, మల్లెలు, కనకాంబరాలు, గులాబీలు వంటి వివిధ రకాల సుగంధ పరిమళ పుష్పాలతో పాంచరాత్రాగమానుసారంగా 'లక్షపుష్పార్చన' మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చక బృందం, వేద పండితులు లక్ష్మీనృసింహ సహస్రనామార్చన పారాయణం, మంత్రపుష్పం పఠిస్తూ ప్రత్యేక పుష్పాలతో స్వామిఅమ్మవార్లకు అర్చనలు చేశారు. ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు లక్ష్మీపుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవానీ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఇందిరాపార్కు మహాధర్నాను జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపు**

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ఈ నెల 25, 26న సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు పరిధిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ ప్రాంగణంలో యూనియన్ నాయకులతో కలిసి మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ శ్రామిక వర్గం హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తేందుకే మహాధర్నా చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.42 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 6ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేసి, వాటిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

# న్యూజిలాండ్‌పై భారత్ సంచలన విజయం






## నమన్ ధీర్ విధ్వంసం

న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఒక దశలో వరుస వికెట్లతో ఒత్తిడిలో పడిన భారత జట్టును చివర్లో నమన్ ధీర్ తన మెరుపు బ్యాటింగ్‌తో గెలుపు తీరాలకు చేర్చాడు. కేవలం 15 బంతుల్లోనే 42 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1--0 ఆధిక్యంలోకి వెళ్లింది. భారత్ ఛేదనలో ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 5.5 ఓవర్లలోనే 93 పరుగులు జోడించారు. అభిషేక్ 12 బంతుల్లో 29 పరుగులు చేసి మైకేల్ బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు శాంసన్ 33 బంతుల్లో 67 పరుగులు చేసి మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. తిలక్ వర్మ 11 బంతుల్లో 6 పరుగులు చేసి బ్రేస్‌వెల్‌కు చిక్కగా, ఇషాన్ కిషన్ 3 బంతుల్లో ఒక్క పరుగు చేసి శాంట్నర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దీంతో భారత్ 122 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అక్షర్ పటేల్ 14 బంతుల్లో 24 పరుగులు చేసి లాకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ సమయంలో శ్రేయస్ అయ్యర్ కీలకంగా నిలిచి పరుగులు సాధించగా, చివర్లో నమన్ ధీర్ 15 బంతుల్లో 42 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. దాంతో, భారత్ 19.4 ఓవర్లలో 230/6తో లక్ష్యాన్ని ఛేదించింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ 17 బంతుల్లో 24, ఫిన్ అలెన్ 24 బంతుల్లో 45 పరుగులతో వేగంగా ఆడారు. సీఫర్ట్‌ను మయాంక్ యాదవ్ ఔట్ చేయగా, అలెన్‌ను అక్షర్ పటేల్ పెవిలియన్‌కు పంపాడు. డారిల్ మిచెల్ 19 బంతుల్లో 28 పరుగులు చేసి అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 40 బంతుల్లో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. బెవన్ జాకబ్స్ 16 బంతుల్లో 31 పరుగులు చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ 6 బంతుల్లో 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ 40 పరుగులిచ్చి ఒక వికెట్, అర్ష్‌దీప్ సింగ్ 45 పరుగులిచ్చి ఒక వికెట్, అక్షర్ పటేల్ 51 పరుగులిచ్చి ఒక వికెట్ సాధించారు. భారీ అంచనాల మధ్య జట్టులో చేరిన భువనేశ్వర్ కుమార్ నాలుగు ఓవర్లలో 49 పరుగులిచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి కూడా నాలుగు ఓవర్లలో 40 పరుగులు సమర్పించుకున్నాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు శాంసన్ అందించిన మెరుపు ఆరంభం, శ్రేయస్ అయ్యర్ పోరాటం, నమన్ ధీర్ చివరి దశలో చూపిన దూకుడు భారత్ విజయానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గెలుపుతో టీమిండియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో శుభారంభం చేసింది.

## వన్డేల్లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ

**గిల్ రికార్డు బద్దలు కొట్టిన ఇంగ్లండ్ కెప్టెన్**




ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. అత్యంత వేగంగా డబుల్ సెంచరీ బాదిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. గురువారం రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన ట్రై-సిరీస్ మ్యాచ్‌లో బ్రూక్ ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. కేవలం 114 బంతుల్లోనే డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుని, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడిన హ్యారీ బ్రూక్, తన అటాకింగ్ గేమ్‌తో మైదానం నలువైపులా పరుగుల వరద పారించాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో తన డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. చివరి బంతికి ఔటైనప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టాన్ని శ్రీలంకకు మిగిల్చాడు. మొత్తం 116 బంతులు ఎదుర్కొన్న బ్రూక్.. 21 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 202 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా శ్రీలంక బౌలర్లు ఎషాన్ మలింగ, దసున్ షనక, జనిత్ లియానగే బౌలింగ్‌లో 200కు పైగా స్ట్రైక్ రేట్‌తో చెలరేగిపోయాడు. ఈ ఇన్నింగ్స్‌తో బ్రూక్ పలు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఇటీవల వెస్టిండీస్‌పై శుభ్‌మన్ గిల్ 117 బంతుల్లో నెలకొల్పిన ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ రికార్డును బ్రూక్ అధిగమించాడు. అంతేకాకుండా, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఇంగ్లండ్ ఆటగాడిగా నిలిచాడు. ఇంతకుముందు బెన్ స్టోక్స్ (182) పేరిట ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును బ్రూక్ చెరిపేశాడు. 2023 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై గ్లెన్ మాక్స్‌వెల్ తర్వాత, నాన్-ఓపెనర్‌గా డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడు కూడా బ్రూకే. బ్రూక్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 429 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఇది ఇంగ్లండ్‌కు వన్డేల్లో నాలుగో అత్యధిక స్కోరు కావడం విశేషం.

## టీమిండియాను చాపెల్ ముక్కలు చేశాడు

**భారత క్రికెట్‌లో అదే చీకటి అధ్యాయం: హర్భజన్ సింగ్**




భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్‌పై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంచలన ఆరోపణలు చేశాడు. చాపెల్ కోచింగ్‌లో ఉన్న రెండేళ్ల కాలాన్ని భారత క్రికెట్ చరిత్రలోనే ఒక 'చీకటి అధ్యాయం'గా అభివర్ణించాడు. జట్టులో 'విభజించు, పాలించు' అనే దుర్మార్గపు విధానాన్ని అమలు చేసి, ఆటగాళ్ల మధ్య చిచ్చు పెట్టాడని తీవ్రంగా విమర్శించాడు. ఇటీవల ప్రఖర్ గుప్తా పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ భజ్జీ ఈ వ్యాఖ్యలు చేశాడు. 2003 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన బలమైన భారత జట్టుకు 2005లో గ్రెగ్ చాపెల్ కోచ్‌గా నియమితులయ్యాడు. అయితే, అతని రాకతో జట్టులో ఐక్యత పూర్తిగా దెబ్బతిన్నదని హర్భజన్ ఆరోపించాడు. "ఆ రోజుల్లో చాపెల్.. దాదా (సౌరవ్ గంగూలీ)తో ప్రవర్తించిన తీరు, జట్టుతో వ్యవహరించిన పద్ధతి భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణమైన, చెత్త దశ. ఆటగాళ్ల మధ్య గొడవలు సృష్టించి తను చక్రం తిప్పాలనుకున్నాడు. దాని ఫలితంగా ఒకప్పుడు ప్రాణ స్నేహితుల్లా ఉన్న సహచరులు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మానేశారు" అని భజ్జీ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విభజన వెనుక కుట్ర కోణం ఉండవచ్చని హర్భజన్ అనుమానం వ్యక్తం చేశాడు. ఆ సమయంలో ఆస్ట్రేలియాకు గట్టి పోటీ ఇవ్వగల ఏకైక జట్టుగా భారత్ ఉందని, అలాంటి జట్టును బలహీనపరిస్తే మైదానంలో ఓటమి ఖాయమనే వ్యూహంతో చాపెల్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. చాపెల్ విధానాల వల్లే 2007 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఘోరంగా విఫలమైందని హర్భజన్ పరోక్షంగా తెలిపాడు. ఆ టోర్నీలో బంగ్లాదేశ్ వంటి చిన్న జట్టు చేతిలో ఓడి, గ్రూప్ దశలోనే భారత్ ఇంటిదారి పట్టడం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. సీనియర్ ఆటగాళ్లతో బహిరంగ విభేదాలు, వివాదాలతో నిండిన చాపెల్ కోచింగ్ శకం ఆ ప్రపంచకప్ వైఫల్యంతోనే ముగిసింది. హర్భజన్ తాజా వ్యాఖ్యలతో చాపెల్ కోచింగ్‌పై ఉన్న పాత వివాదాలు మరోసారి తెరపైకి వచ్చాయి.

## 2027 ప్రపంచకప్‌లో సీనియర్లు..
## కోహ్లీ, రోహిత్ భవితవ్యంపై బీసీసీఐ చీఫ్ క్లారిటీ



టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 ప్రపంచకప్‌లో ఆడతారా? లేదా? అనే చర్చకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెరదించారు. వారిద్దరి ఎంపికకు వయసు ఏమాత్రం అడ్డంకి కాదని స్పష్టం చేశారు. ఆటగాళ్లు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండి, అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నంత కాలం జట్టులో కొనసాగుతారని హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా జట్టులో వారి స్థానంపై జరుగుతున్న చర్చకు ఈ వ్యాఖ్యలతో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. 'స్పోర్ట్స్‌స్టార్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మన్హాస్ మాట్లాడుతూ.. "నా దృష్టిలో, ఎంపికకు ఫిట్‌నెస్, ప్రదర్శన మాత్రమే ప్రామాణికం కావాలి, వయసు కాదు. ఒక ఆటగాడు ఫిట్‌గా ఉండి, దేశం కోసం మ్యాచ్‌లు గెలిపిస్తూ, అద్భుతంగా ఆడుతుంటే, మనం దానిపైనే దృష్టి పెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో సీనియర్ ఆటగాళ్ల అభిమానులకు ఊరట లభించినట్లయింది. మన్హాస్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ కోహ్లీ, రోహిత్ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శిస్తున్నారు. విరాట్ కోహ్లీ ఆడిన చివరి ఐదు వన్డే ఇన్నింగ్స్‌లలో 76.75 సగటుతో 307 పరుగులు సాధించాడు. ఇందులో గత నెల వెస్టిండీస్‌పై సాధించిన అజేయ 139 పరుగుల సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో రోహిత్ శర్మ తన ఫామ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. అతను ఆడిన చివరి ఐదు వన్డేల్లో 77.80 సగటుతో 389 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో ఇంగ్లండ్‌పై చేసిన 138 పరుగులు కూడా ఇందులో భాగమే. విరాట్, రోహిత్ వంటి సీనియర్ల అనుభవం యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని మన్హాస్ అభిప్రాయపడ్డారు. "శుభ్‌మన్ ఇప్పటికే గుజరాత్ టైటాన్స్‌కు, భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ అనుభవం ప్రపంచకప్‌లో అతనికి కలిసొస్తుంది. జట్టులో విరాట్, హార్దిక్, రోహిత్ వంటి వారు ఉండటం గిల్‌కు కచ్చితంగా ఒక ప్రయోజనం. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ కెప్టెన్‌గా, మరొకరు ఫీల్డింగ్ యూనిట్‌కు నాయకత్వం వహించడం ద్వారా పనిభారాన్ని పంచుకోవచ్చు. గిల్ చాలా సమర్థుడు, సీనియర్లు అతనికి అండగా ఉండటం జట్టుకు మేలు చేస్తుంది" అని మన్హాస్ వివరించారు.

# స్టార్‌డమ్ కంటే సబ్ స్టాన్స్ ముఖ్యం!

గ్లామర్ ప్రపంచంలో మెరిసిపోవడం సులభవే-ంమో కానీ నటనలోని గ్లామర్‌ను దాటి సబ్‌స్టాన్స్ ఉన్న నటిగా నిలదొక్కుకోవడం కొద్దిమందికి మాత్రమే సాధ్యమవుతుంది. మిస్ ఆసియా పసిఫిక్ కిరీటాన్ని గెలుచుకుని, వెండితెరకు దేవతలా పరిచయమైన దియా మీర్జా ప్రయాణం ఈ కోవకే చెందుతుంది. కమర్షియల్ హంగులు.. స్టార్‌డమ్ వెంట పరుగులు తీయకుండా వైవిధ్యమైన పాత్రలు.. బలమైన సామాజిక స్పృహతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఆరంభంలో వరుస పరాజయాలు ఎదురైనా? కుంగిపోకుండా నేడు ఆస్కార్ బరిలో నిలిచే స్థాయి ప్రదర్శనలతో సాగిస్తున్న అమ్మడి సినీ ప్రయాణం ఎంతో స్ఫూర్తి దాయకమైంది. 2001లో రిలీజ్ అయిన -రెహ్నా హై తేరే దిల్ మే- చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన దియా మీర్జా తొలి సినిమాతోనే కుర్రకారు కలల రాణిగా మారిపోయారు. రీనా పాత్రలో దియా అమాయకత్వం.. అందం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అటుపై వరుసగా కమర్షియల్ చిత్రాల్లో అవకాశాలు వచ్చినా? బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడంలో చాలా సినిమాలు విఫలమయ్యాయి. కెరీర్ ప్రారంభంలోనే ఎదురైన ఫ్లాప్‌లు ఆమెను వెనక్కి తగ్గించినా? సరైన కథలు .. విలక్షణమైన పాత్రలను ఎంచుకోవాలనే పట్టుదలను మాత్రం పెంచాయి. హిట్లు.. ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా దియా మీర్జా నటనా పరిధిని విస్తరించుకుంటూ వచ్చారు. మూస ధోరణి కమర్షియల్ పాత్రలకు స్వస్తి చెప్పి పర్ఫార్మెన్స్-ఓరియంటెడ్ చిత్రాల వైపు మొగ్గు చూపారు. -సంజు- చిత్రంలో మాన్యతా దత్ పాత్రలో చూపించిన పరిణతి కూడిన నటన విమ-ర్శకుల ప్రశంసలు అందుకుంది. అలాగే -కాఫిర్- వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ స్పేస్‌లోకి అడుగుపెట్టి అత్యుత్తమ నటిని మరోసారి ఆవిష్కరించారు. ఈ సిరీస్ ఆమె నటనకు సరికొత్త మైలేజ్‌ను అందించడమే కాకుండా విమర్శకుల నుండి విశేష ప్రశంసలు తెచ్చిపెట్టింది.





# ఇమాన్వి లేటెస్ట్ లుక్.. గ్లామర్ డోస్ అదుర్స్!

సోషల్ మీడియా రీల్స్‌తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుని విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకున్న బ్యూటీ ఇమాన్వి ఇస్మాయిల్ ఇప్పుడు మరోసారి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేకుండా కేవలం తన అద్భుతమైన డాన్స్ మూవ్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో నేషనల్ వైడ్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్ పిక్స్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. ఆ లేటెస్ట్ లుక్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ఇమాన్వి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోల్లో తనదైన స్టైల్‌లో ఫ్యాషన్ ప్రియులను ఫిదా చేశారు. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో ఆమె బ్రైట్ ఆరెంజ్ కలర్ స్లీవ్‌లెస్ డ్రెస్‌లో మెరిసిపోయారు. స్క్వేర్ నెక్ లైన్ మరియు ఫ్లేర్డ్ స్కర్ట్ ఉన్న ఈ డిజైనర్ డ్రెస్‌లో ఆమె ప్రిన్సెస్ లాగా అందంగా కనిపిస్తున్నారు. ఇక తన డ్రెస్‌కు మ్యాచింగ్‌గా తలలో పెట్టుకున్న వైట్ బో, చెవులకు గోల్డ్ హూప్ రింగ్స్ ఆమె అందాన్ని మరింత పెంచాయి. ఈ ట్రెండీ లుక్‌కు తగ్గట్టుగానే ఇమాన్వి జ్యువెల్లరీని చాలా సింపుల్‌గా మెయింటైన్ చేశారు. మెడలో ఒక సన్నని లేయర్డ్ నెక్లెస్, చేతికి ఒక డెలికేట్ బ్రాస్‌లెట్, ఉంగరం ధరించి పర్ఫెక్ట్ లుక్‌ను క్రియేట్ చేశారు. జుట్టును వదులుగా విరుచుకుని, ముఖానికి సాఫ్ట్ అండ్ నాచురల్ మేకప్‌తో ఆమె మరింత గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. ఇక ఈ ఫోటోల్లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.



# ఆ అంశంపై రష్మిక బోల్డ్ ఆన్సర్!

ఇండస్ట్రీలో స్టార్స్‌గా వెలుగొందుతున్న సెలబ్రిటీలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ రావడం సాధా రణమైపోయింది. ముఖ్యంగా భాషా ఉచ్చారణ, యాస విషయాల్లో హీరోయిన్లు తరచూ నెటిజన్ల టార్గెట్ అవుతుంటారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న హిందీ యాసపై జరిగిన ట్రోలింగ్‌కు సంబంధించి ఇచ్చిన బోల్డ్ ఆన్సర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విమర్శలన్నింటికీ రష్మిక తనదైన శైలిలో ఘాటుగా.. ఎంతో హుందాగా బదులిచ్చారు. ట్రోలర్లు వినోదం కోసమో లేక నెగెటివిటీని స్ప్రెడ్ చేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి కామెంట్లు చేస్తుంటారని రష్మిక భావిస్తున్నారు. ఏ భాషలోనైనా మాట్లాడేటప్పుడు ప్రతి ఒక్కరికీ వారి మాతృభాష ప్రభావం లేదా ప్రాంతీయ ఛాయలు ఉండటం సహజం. కానీ కొందరు దీనిని భూతద్దంలో పెట్టి చూపిస్తూ ట్రోల్ చేస్తుంటారు. ఈ తరహా నెగెటివ్ కామెంట్స్ తనపై ఎలాంటి ప్రభావం చూపవని స్పష్టం చేశారు. ఇలాంటి విమర్శలను తానెప్పుడు నెగెటివ్‌గా తీసుకోలేదని.. వాటిని ఒక సవాల్‌గా స్వీకరిస్తానని రష్మిక పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు తన నటనను, భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి విమర్శలు ఒక మెట్టుగా ఉపయోగపడతాయని నమ్ముతారు. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మానసిక ధృడత్వం ఎంత ముఖ్యమో తన సమాధానం ద్వారా నిరూపించారు. ట్రోలింగ్‌ను చూసి కుంగిపోకుండా మరింత కష్టపడే తత్త్వమే తనను ఈ స్థాయికి చేర్చిందని తెలిపారు. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలపై.. వారి చిన్న చిన్న లోపాలపై ట్రోల్స్ చేసేవారికి రష్మిక ఇచ్చిన జవాబు గట్టి చురక లాంటిదంటున్నారు. ముఖ్యంగా మహిళా ఆర్టిస్టులపై జరిగే ట్రోలింగ్‌ను నిర్భయంగా ఎదుర్కొన్న తీరు నవతరం భామలకు స్ఫూర్తిదాయకం. ఏ విషయంలోనైనా భయపడి వెనకడుగు వేయకుండా.. నిలబడి సమాధానం చెప్పడమే సరైన మార్గమని రష్మిక మరోసారి రుజువు చేశారు.

# ట్రెండీ లుక్‌లో కరీనా కపూర్.. ఆరెంజ్ అవుట్‌ఫిట్‌లో మెరుపులు!



బాలీవుడ్ స్టైలిష్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ మరోసారి తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ తన్యా ఘవ్రీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన కరీనా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పాపులర్ ఫుట్‌వేర్ బ్రాండ్ 'ఫిజ్జీ గ్లాబ్లెట్' కోసం బెబో చేసిన ఈ గ్లామరస్ ఫోటో షూట్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ఈ ఫోటోషూట్‌లో కరీనా ధరించిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ ఇండియన్ లగ్జరీ లేబుల్ 'దేవనాగరి'కి చెందిన 'తారా రస్ట్ ఆరెంజ్ కుర్తా సెట్'లో ఆమె రాజసంగా మెరిసిపోయారు. ఈ ట్రెడిషనల్ అటైర్‌కు తగినట్లుగా ఫిజ్జీ గ్లాబ్లెట్ బ్రాండ్‌కు చెందిన ఎంబెల్లిష్డ్ ట్రెడిషనల్ జుత్తీస్, హీల్స్‌ను ధరించి పర్ఫెక్ట్ లుక్‌ను క్రియేట్ చేశారు. ఇక సెలబ్రిటీ స్టైలిస్ట్ తన్యా ఘవ్రీ ఈ అద్భుతమైన లుక్‌ను క్యూరేట్ చేయడం విశేషం. ఇది కేవలం సాధారణ ప్రమోషనల్ క్యాంపెయిన్ మాత్రమే కాదు. కరీనా కపూర్ కేవలం మోడల్‌గా మాత్రమే కాకుండా, ఆ ఫుట్‌వేర్ బ్రాండ్‌లో ఒక స్ట్రాటజిక్ ఇన్వెస్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఇక ట్రెడిషనల్ ఇండియన్ ఫుట్‌వేర్ కాన్సెప్ట్‌లకు కంటెంపరరీ టచ్ ఇస్తూ ఈ బ్రాండ్ ప్రమోషన్స్‌లో కరీనా పాల్గొంటున్నారు. ఆమె గ్రేస్, స్టైల్ ఈ బ్రాండ్‌కు మరింత వాల్యూను తెచ్చిపెడుతున్నాయి. ఇక 'రెఫ్యూజీ' చిత్రంతో నటిగా అరంగేట్రం చేసిన కరీనా.. 'కభీ ఖుషీ కభీ గ్హం', 'జబ్ వి మెట్', '3 ఇడియట్స్', 'వీరే ది వెడ్డింగ్', 'క్రూ' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్లతో స్టార్ హీరోయిన్‌గా నిలదొక్కుకున్నారు. ఇక ఇటీవల మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటించిన ఇన్వెస్టిగేటివ్ డ్రామా 'దైరా' చిత్రంలో ఒక కాంప్లెక్స్ పోలీస్ ఆఫీసర్‌గా నటించి ప్రశంసలు అందుకున్నారు. ఇక త్వరలోనే షారుఖ్ ఖాన్ 'కింగ్' మూవీలోనూ ఆమె కనిపించనున్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA